# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 6, జూన్ 2023 | 16 పేజీలు






### రాష్ట్ర అవతరణ తరువాత సాధించిన విజయాలను

# ప్రజలకు తెలియజేయాలి

### ఈనెల 21న కేబుల్ బ్రిడ్జి ప్రారంభించనున్న కేటీఆర్

### రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

2లో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావానికి పూర్వం సరైన కరెంటు అందించలేక ఇబ్బందులు పడ్డ రోజుల నుండి రాష్ట్ర అవతరణ తరువాత 24/7 కరెంటును అందించడంలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం నుండి శుభం గార్డెన్స్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని మేయర్, జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ ఎస్ఈ లతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావానికి పూరర్వం ఎదుర్కొన్న కరెంటు కష్టాలు, ఆవిర్భావం తరువాత సాధించిన విజయాలను గురించి బాహ్యప్రపంచానికి చాటి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు.

## నేడు రామగుండంలో పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రామగుండం కేంద్రంగా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జూన్ 6న మంగళవారం తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

9లో...









## సత్వర సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

ప్రజావాణిలో 178 అర్జీలు

అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

2వ పేజీలో...










## రాష్ట్ర అవతరణ తరువాత సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయాలి

మొదటి పేజీ తరువాయి..

భారతదేశంలోనే గొప్పరాష్ట్రంగా వెలుగొందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకువచ్చిన సంస్కరణలతో కరెంటు కష్టాలు పోయాయని అన్నారు. కేబుల్ బ్రిడ్జి మానేరు రివర్ ఫ్రంట్ పనులను పరిశీలించి అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో కేబుల్ బ్రిడ్జి ప్రారంభోత్సవంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈనెల 21న కేబుల్ బ్రిడ్జి ప్రారంభించనున్నామని, ప్రారంభానికి రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రానున్నారని, ప్రారంభోత్సవాన్ని ఈనెల 21న, 22 న సాంస్కృతి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించేలా కార్యచరణను రూపొందించాలన్నారు. కమాన్ నుండి కేబుల్ బ్రిడ్జి మీదుగా సదాశివపల్లి వరకు రోడ్డు పనులు పూర్తయినందున లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని, డైనమిక్ లైట్స్, క్రాకర్ షో, లేజర్ షో, కేబుల్ బ్రిడ్జి ప్రారంభాన్ని ప్రణాళిక ప్రకారం అద్భుతంగా జరిగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చివరగా కేబుల్ బ్రిడ్జి లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూరు



శాసనసభ్యులు రసమయి బాలకిషన్, మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, ఆర్ అండ్ బిఎస్ఈ, ఇరిగేషన్ ఈఈ శివప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించాలి - ప్రతి ఒక్కరూ క్లాత్, జ్యూట్ బ్యాగ్ వాడాలి - జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

కరీంనగర్ ప్రభాతవార్త: వాతావరణం సమతుల్యతకు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ కాలుష్య నివారణ ర్యాలీని కలెక్టరేట్ వద్ద జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుండి గీతా భవన్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ క్లాత్, డ్యూడ్ బ్యాగ్స్‌ని వాడాలని, సొంత స్టీల్ వాటర్ బాటిల్స్ క్యారీ చేసి తద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించాలని ఆయన తెలిపారు. మన రోజువారి జీవితంలో చిన్న చిన్న మార్పులు చేసుకొని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఏఈఈ వీరేష్, ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, అటవీ శాఖ అధికారులు, విద్యార్థులు, ఎన్జీఓలు, పరిశ్రమలు, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్వర సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

మొదటి పేజీ తరువాయి..

**- ప్రజావాణిలో 178 అర్జీలు - అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 178 దరఖాస్తులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులతో అర్జీదారులు విన్నవించే సమస్యలను గురించి అధికారులు తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 178 దరఖాస్తులను స్వీకరించగా అందులో జిల్లా పంచాయతీ అధికారికి సంబంధించినవి 9, కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి 12, మున్సిపల్ కార్పొరేషన్‌కు 23, తహసిల్దార్ కొత్తపల్లి 14, తహసిల్దార్ హుజురాబాద్ 10, తహసిల్దార్ కరీంనగర్ రూరల్ 11 ఫిర్యాదులుగా



మిగిలిన శాఖలన్నింటికి కలిసి 99 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పరిషత్ సీఈఓ ప్రియాంక, ట్రైని కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, ఆర్డిఒ ఆనంద్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్షలను సిద్దంగా ఉండాలి

**- గ్రూప్ I పరీక్షను 34 సెంటర్లలో వ్రాయనున్న 16829 మంది అభ్యర్థులు**
**- పరీక్షల కొరకు జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**
**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** జూన్ 11న నిర్వహించనున్న గ్రూప్ 1 ప్రీలిమినరీ పరీక్షలకు ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. జిల్లాలో గ్రూప్1 పరీక్ష రాయనున్న 16829 మంది అభ్యర్థుల కొరకు 34 సెంటర్లను సిద్ధం చేయడం జరిగిందని, పరీక్షను జూన్ 11న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల్లోకి ఉదయం 8:30 నుండి ఉదయం 10:15 వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల్లో మంచినీరు, టాయిలెట్ మొదలగు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని, అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఎదైన ఒరిజినల్ గుర్తింపు కార్డును వెంటతీసుకురావాలని సూచించారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను, పరీక్షలను వ్రాయడానికి వచ్చే వారి కొరకు ప్రత్యేక ఆర్‌టిసి బస్సులను నడపాలని ఆర్‌టిసి అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇతర సానిటేషన్ పనులు సక్రమంగా జరిగిలే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పరీక్షలపై సందేహాలు, సమస్యల పరిష్కారం కొరకు 18004254731 టోల్ ఫ్రీ నెంబర్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రూప్ 1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సందేహాలు నివృత్తి చేయడానికి అధికారులను నియమించడం జరిగిందని వారు ఈనెల 10, 11 రోజులలో అందుబాటులో ఉంటారని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మొబైల్ నెంబర్ 9989354210, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 9440542605 నెంబర్‌కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాల్లో నష్టం

**టిఆర్ఎస్ బిజెపి రెండు ఒక్కటే లిక్కర్ స్కాం నుండి బిడ్డను కాపాడుకోవడానికి బిజెపితో కుమ్మక్కు**
**ప్రజల ఆకాంక్ష నెరవేర్చి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్**
**ధరణి పరిష్కారం కోసం రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలి**
**కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని,లిక్కర్ స్కాం నుండి తన బిడ్డ ఎమ్మెల్సీ కవితను కాపాడుకునేందుకు కెసిఆర్ బిజెపితో కుమ్మక్కు అయ్యారని,ప్రధానిమోదీ మెప్పు పొందేందుకు కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలుపుతావా అంటూ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఫైర్ అయ్యారు.నిర్మల్ బహిరంగ సభలో సిఎం కెసిఆర్ వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించాయని ఫైర్ అయ్యారు.జగిత్యాలలోని ఇందిరా భవన్లో సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల దశాబ్దిల కల స్వరాష్ట్ర కాంక్షను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తుచేశారు.దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు ఉచిత కరెంటు అమలు చేసి,ఏకకాలంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తుచేశారు.తప్పా తాలు లేకుండా కల్లం కాడ వడ్లు కొనుగోలు చేశామని,నిరుపేదలకు ఆరోగ్య శ్రీ 104,108 పేరుతో ఉచిత వైద్య సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో బాలికా సంరక్షణ పథకం రూపొందించామని,పంట రుణాలపై వడ్డీ రాయితీ,విత్తన రాయితీ ఇచ్చామని,నిరంతరం అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడంతో పాటు 9 రకాల వస్తువులు అందించామని,అర్హత ప్రాతిపదికన గృహ నిర్మాణ పథకం అమలు చేశామని జీవన్‌రెడ్డి అన్నారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటు పడాల్సిన కెసిఆర్ కుటుంబ ప్రయోజనం కోసమే పనిచేస్తూ,ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలపాలని నిర్మల్ సభలో మాట్లాడడం మోడి మెప్పు పొందడానికోసమే అని చెప్పుకొచ్చారు.స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని



తాకట్టు పెట్టరాని కెసిఆర్ తిరుపట్ల మండిపడ్డారు.ఎన్టీపిసిలో విద్యుత్ ఉత్పాదన చేయకుండా రూ.40 వేల కోట్ల భారంతో కమిషన్ల కక్కుర్తి కొరకు యాదాద్రి ఏర్పాటు చేశావని విమర్శించారు.రాబోయే ఎన్నికల్లో ఎవరిని ఎవరు బంగాళాఖాతంలో కలుపుతారో నాలుగు నెలలు ఆగితే ప్రజలు నిర్ణయిస్తారని పేర్కొన్నారు.మీ స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెడతారా అంటు నిలదీశారు.ధరణి అనేది ప్రభుత్వానికి ఆదాయ పన్ను శాఖగా మారిందని విమర్శించారు.ప్రతి జిల్లాలో లక్ష ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని,ఎలాంటి కారణాలు చూపకుండా దరఖాస్తులను నిరాకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ధరణి దరఖాస్తులు పరిష్కరించేందుకు జిల్లాస్థాయిలో రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఒక రైతు బంధు పేరు చెప్పి రైతులకు రావాల్సిన అన్ని రకాల రాయితీలు రాకుండా చేస్తున్నారన్నారు.ఇకనైనా స్వార్థ ప్రయోజనాలు వీడాలని సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హితవు పలికారు.ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్,పిసిసి సభ్యులు గిరినాగభూషణం,టిపిసిసి నేత బండ శంకర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు జున్ను రాజేందర్,జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు,బొల్లి శేఖర్,నేహాల్,బీరం రాజేశ్,లైశెట్టి విజయ్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన

## ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి తండ్రి అనారోగ్యంతో బాధపడుతూ జగిత్యాలలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు డా.సంజయ్ కుమార్-రాధిక.వెంట కౌన్సిలర్ కూతురు రాజేష్,తదితరులు ఉన్నారు.



## అడ్వకేట్స్ మ్యూచువల్

## కో ఆపరేటివ్ సొసైటీని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా అడ్వకేట్స్ మ్యూచువల్ కో ఆపరేటివ్ సొసైటీ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.నీలిమ,అడ్వకేట్స్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు బండ భాస్కర్‌రెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ,సొసైటీ కార్యదర్శి ప్రతాప్,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# యువకుడి మృతి కేసులో ముగ్గురికి జీవిత ఖైదు విధించిన కోర్టు

**మల్యాల, ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం రామన్నపేటలో 2015లో జరిగిన యువకుడి మృతి కేసులో జగిత్యాల జిల్లా కోర్టు ముగ్గురికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు మల్యాల ఎస్ఐ తీగల అశోక్ తెలిపారు. ఎస్ఐ అశోక్ తెలిపిన కథనం మేరకు గత 2015లో రామన్నపేట గ్రామానికి చెందిన నూనె తిరుపతి (25) అనే యువకుడిని పాత కక్షలతో దాబా బంగ్లాపై నుండి నెట్టి వేసిన ఘటనలో యువకుడు మృతి చెందగా, అప్పట్లో మల్యాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో మృతుడి తల్లిదండ్రులు ఫిర్యాదారుల మేరకు పోలీసులు ఏ వన్ గా పాన్నాటి శ్రీనివాస్, ఏ టు గా మిట్టపల్లి రమణ, ఏ త్రీగా దూస అశోక్, ఏ ఫోర్ గా రుద్రోజీ రామ్ మోహన్ ల పై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా ఈ కేసు జగిత్యాల కోర్టులో విచారణ జరుగుతుండగానే అందులో ఏ వన్ నిందితుడు పాన్నాటి శ్రీనివాస్ అనారోగ్య కారణంతో చనిపోయాడు. కాగా నిందితుల్లో ఉన్న మిగతా ముగ్గురు వ్యక్తులపై కోర్టులో సోమవారం జరిగిన తుది విచారణలో జగిత్యాల జిల్లా కోర్టు జడ్జ్ నీలిమ సదరు ముగ్గురు వ్యక్తులకు జీవిత ఖైదు విధిస్తూ అంతేకాకుండా వారికి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

# సిఎం కేసీఆర్ సారథ్యంలో పురోభివృద్ధిలో దూసుకుపోతున్న సింగరేణి

**- పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**
**- సింగరేణి ఆర్జీ I, 2 సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా దశాబ్ది వేడుకలు**
**- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**
**- సంతరించుకున్న పండుగ వాతావరణం**





**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత సిఎం కెసిఆర్ సారథ్యంలో సిఅండ్ఎండి దిశా నిర్దేశంలో లక్ష్యాలను ప్రతీ యేడు పెంచుకుంటూ సింగరేణి సంస్థ లాభాలతో పురోభివృద్ధిలో దూసుకుపోతుందని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1, 2 సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, సింగరేణి డైరెక్టర్లు ఎన్‌వికె శ్రీనివాస్, పెద్దపల్లి కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ హాజరయ్యారు. ఉదయం జిఎం ఆఫీస్‌లో జెండా ఆవిష్కరణ, తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అమరవీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జిఎం కార్యాలయం నుంచి భారీ ఎత్తున వివిధ కళాకారులే సింగరేణి ప్రగతి రన్ నిర్వహించారు. ఒగ్గు, డోలు విన్యాసాలు, కోలాటం, బోనాలు, ఉద్యోగులు, యూనియన్ నాయకులచే జవహార్ లాల్ నెహ్రూ స్టేడియం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం స్టేడియంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. గాల్లో బెలూన్స్ వదిలారు. అనంతరం ముఖ్య అతిథులు జ్యోతి ప్రజల్వన చేసి వేడుకలను ప్రారంభించారు. అంతకు ముందు సింరగేణి సేవా సమితి సభ్యులచే ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్ట్స్, సేవా ఉత్పత్తుల స్టాల్స్‌ను ముఖ్య అతిథులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌లు మాట్లాడారు. సకల జనుల సమ్మెతో తెలంగాణ ఉద్యమ సెగను ఢిల్లీకి తాకించిన సింగరేణి కార్మికులంటే సిఎం కెసిఆర్‌కు అమితమేన ప్రేమాభిమానాలని అన్నారు. అందుకే సింగరేణి కార్మికుల కోసం అనేక హక్కులను అమలు పరిచారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత సింగరేణి సంస్థ ఏటేటా లక్ష్యాలను పెంచుకుంటూ ప్రతీ సంవత్సరం వేల కోట్ల లాభాలను గడిస్తూ దేశంలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా, తెలంగాణకు మణిహారంగా కొనసాగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సింగరేణి పురోభివృద్ధిలో మరింత వేగం పెంచాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. దశాబ్ది వేడుకలతో ఈ ప్రాంతంలో పండుగవాతావరణం నెలకొంది. కార్యక్రమంలో అధికారులు, నాయకులు అబ్దుల్ సలీం, లక్ష్మినారాయణ, రాజేంద్రప్రసాద్, గండ్ర దామోదర్ రావు, అయిలి శ్రీనివాస్, పొనగోటి శ్రీనివాస్, యాదగిరి సత్తయ్య, సారంగపాణి తదితరులున్నారు.

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సాహపంతి భోజనాలు





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు వద్ద సాహపంతి భోజనాలు నిర్వహించారు. సోమవారం గ్రామపంచాయితి కార్మికులతో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కరోన విజృంభణ సమయంలో పోలీసులు ,పారిశుద్ధ్య కార్మికులు, వైద్య సిబ్బంది ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవలందించారని కొనియాడారు. పోలీసులు సమాజంలో నేరాలు లేకుండా శుభ్రం చేస్తారని పారిశుద్ధ్య కార్మికులు సమాజంలో చెత్త చెదారం లేకుండా శుభ్రం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పి నాగేంద్ర చారి సిఐలు అనిల్, ఉపేందర్, వెంకటేష్, ఎస్ఐలు అధికారులు పాల్గొన్నారు.

**సైకిల్ ర్యాలీ ...:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని రగుడు చౌరస్తా పాత బస్టాండ్ అంబెద్కర్ చౌరస్తా, గోపాల్ నగర్, కొత్త బస్టాండ్, బతుకమ్మ ఘట్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బతుకమ్మ ఘట్ వద్ద హరితహారంలో భాగంగా ఎస్పి అఖిల్ మహాజన్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భావితరాల వారికి స్వచ్ఛమన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం తమ వంతు భాద్యతగా గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం పిల్లలతో ఎస్పి సెల్ఫి పోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పి నాగేంద్ర చారి, రవికుమార్, సిఐ అనిల్ కుమార్, ఉపెందర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సంక్షేమం కోసమే గ్రామ దేవతల ప్రతిష్ట

**- ఎమ్మెల్యే ఈటల**



**వీణవంక, ప్రభాత వార్త:** గ్రామ సంక్షేమం కోసమే గ్రామాల్లో గ్రామ దేవతలు అయిన భూ లక్ష్మి, మహా లక్ష్మి, బొడ్రాయి లను ప్రతిష్టించుకుంటున్నారని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. గత మూడు రోజులుగా మండలంలోని లస్మక్కపల్లి గ్రామస్థులు విరాళాలతో గ్రామ దేవతలా ప్రతిష్ట కొనసాగుతుంది. అందులో భాగంగానే సోమవారం విగ్రహ ప్రతిష్ట జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హజరై మాట్లాడుతూ.... లస్మక్కపల్లి చిన్న గ్రామం అయిన పెద్ద ఖర్చుతో పార్టీలకతీతంగా, మతాల కతీతంగా ఐక్యంగా ప్రతిష్ట నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. భూ లక్ష్మి మానవాళిని అక్కున చేర్చుకుని, జీవనోపాధిని కల్పించి, మానవ మనుగడ కు దోహ పడుతుందని, మహలక్ష్మి మనుషులను బాధలు ఎన్నడు కాపాడి గట్టెక్కిస్తుందని, వీటి ద్వారా గ్రామాల్లో అశాంతి లేకుండా సుఖ సంతోషాలతో జీవిస్తారని హిత భోదన చేశారు. పూర్వకాలంలో గ్రామాల్లో ఎలాంటి సమస్యలైన గ్రామ పెద్ద మనుషులు సమక్షంలో పరిష్కరింపబడేవి, నేడు వారి మాటలు వినకపోవడంతో అశాంతి నెలకొని పోలీస్ స్టేషన్‌ల వరకు పోతున్నారని, గ్రామంలోని పెద్ద మనుషులు, తాతలు, తండ్రుల ఆదేశానుసారం నడిస్తే పల్లెలు ఐక్యంగా ఉండి, ప్రశాంతతతో పాడి పంటలతో తులతూగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, సర్పంచ్ విజయ లక్ష్మణ్, ఉప సర్పంచ్ గెల్లు శ్రీనివాస్, బిజెపి నేతలు మర్రి రవి, శ్రీనివాస్, ప్రశాంత్ పటేల్, బొంకూరి సమ్మయ్య, ఉడుత కుమార్, రాసపల్లి వెంకటేష్, రాసపల్లి కుమార్, కుమార్, ఈదూనూరి కుమార్, నర్సింహ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల పండగపై సమీక్ష సమావేశం



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 8న జరగనున్న చెరువుల పండగ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించే దిశగా ఇల్లందకుంట మండల తహసీల్దార్ టి.మాధవి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నీటి పారుదలశాఖ అధికారులు, ఎంపివో, ఎంఇవో, ఎస్ఐ తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

**- ఎంపిపి సరిగొమ్ముల పావని**

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని బూజునూరు, సీతంపేట, సిరిసేడు గ్రామాలలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షురాలు సరిగొమ్ముల పావని ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో నేడు ప్రభుత్వం అనేక సదుపాయాలను కల్పిస్తుందని అందులో భాగంగా మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా డిజిటల్ టీవీ ద్వారా విద్యా బోధన, లైబ్రరీ పుస్తకాలు, అధునాతన డెస్క్ సామాగ్రి లాంటి సౌకర్యాలను అందజేస్తుందని తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. అలాగే ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఉచిత పాఠ్య పుస్తకాలు, నూతనంగా డిజైన్ చేయబడిన ఉచిత దుస్తులు, నోట్ పుస్తకాలను ఉపయోగించుకొని మంచి విద్యను పొందుటకు తల్లిదండ్రులు వారి పిల్లలను గ్రామంలోని పాఠశాలలో చేర్పించాలన్నారు. అనంతరం మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల సదుపాయాలతో అన్ని హంగులతో ఈ విద్యా సంవత్సరం జూన్ 12న పాఠశాలలు ప్రారంభించబడతాయని, మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో బడిబాట కొనసాగుతుందని తెలుపుతూ తల్లిదండ్రులందరూ వారి పిల్లలను వారి వారి గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి బడిబాటను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోపి, ప్రణీత దేవి, ఉపాధ్యాయులు వెంకట నర్సయ్య, ప్రవీణ్‌కుమార్, శంకర్, సుజాత, రవీంద్రనాయక్, శ్రీనివాస్, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌ను గద్దె దించుతాం : బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్





## మోదీ పాలనలోనే దేశాభివృద్ధి

**కోరుట్ల, ప్రభాతవార్త**

రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించుదామని, భారతదేశంలో ప్రధానమంత్రి మోదీ అధికారం చేపట్టిన 9సంవత్సరాల్లో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ అన్నారు. పట్టణంలోని శివసాయి గార్డెన్‌లో మహాజన్ సంపర్క్ అభియన్ సోషల్ మీడియా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీలో జరుగని అభివృద్ధి మోదీ 9ఏళ్ల పాలనలో జరిగిందన్నారు. సోషల్ మీడియాలో బీజేపీకి చెందిన మీడియా ఇంచార్జీలు బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వైరల్ చేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రచారం చేసుకున్నప్పుడే తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సహకరించకుండా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. కేసీఆర్ రైతులు, పేద ప్రజల అభ్యున్నతి, నిరంకుశ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురవేస్తున్నామన్నారు.

**ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం :** ఎంపీ ధర్మపురి అరవింద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలను మోసం చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను తెలంగాణలోకి రానివ్వడం లేదని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. పట్టణంలోని శివసాయి గార్డెన్‌లో మహాజన్ సంపర్క్ అభియన్ సోషల్ మీడియా సమావేశంలో ఆయన 9ఏళ్లలో పాలనలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, పథకాలను, ప్రాజెక్టులను వంటి వాటిని వీడియో ద్వారా బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. కరోనా విలయతాండవం చేస్తున్నప్పుడు దేశంలోనే కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తి చేసి 140కోట్లమంది ప్రజలకు 229కోట్ల వ్యాక్సిన్ అందజేసిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా దేశంలో 3కోట్ల 50లక్షల మంది పేదలకు ఇళ్లు కట్టించారన్నారు. 9కోట్ల 60లక్షల మంది మహిళలకు ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ సిలేండర్ అందజేశారని, మహిళల ఆత్మగౌరవం కోసం 11కోట్ల 72లక్షల టాయిలెట్స్, 12కోట్ల ఇంటికి మంచినీటిని సరఫరా చేస్తున్నారన్నారు. కరోనా నుండి ఇప్పటి వరకు 80కోట్ల భారతీయులకు ఉచితంగా రేషన్ బియ్యం అందించామని, ఇంకా పంపిణీ చేస్తున్నామనన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రతి యెటా ఒక్కొక్కరికి రూ. 5లక్షలతో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెడితే ఈ పథకాన్ని తెలంగాణలో అమలు చేయడం లేదన్నారు. 9వేల 5వందల జన ఔషధ కేంద్రాలు ఏర్పాటు చేసి అతి తక్కువ దరలకు మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కిసాన్ సమ్మాన్‌నిధి ద్వారా రైతులకు ఎరువుల్లో సబ్సిడీ అందజేస్తున్నామని, ఒక ఏడాదిలో రైతుకు రూ. 30వేల సబ్సిడి అందుతుందన్నారు. పంట నష్టపోయిన రైతులకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాన్ని తెలంగాణలో అమలుపరచకపోవడంతో రైతులు అకాల వర్షాలతో పంటలు నష్టపోయి విలవిలలాడరన్నారు. మోదీ ప్రభుత్వం ఒక్క పక్క దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూనే, మరోపక్క ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యెండాల లక్ష్మీనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, మాజీ జడ్పీచైర్మెన్ తుల ఉమ, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జనసంపర్క్ అభియాన్ క్లస్టర్ ఇంచార్జీ పాపారావు, నాయకులు సురభి నవీన్‌కుమార్, సాంబారి ప్రభాకర్, జెఎన్.సునీతవెంకట్, పూదరి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**కోరుట్ల, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్-5ను పురస్కరించుకొని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్‌లు మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా మొక్కల వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ యొక్క వినియోగాన్ని నిషేదించి బట్ట సంచులను వాడి పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జ్యూట్ బ్యాగులను మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, ఎంపీపీ తోట నారాయణ, నాయకులు ఆడెపు మధు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు ॥పథకాలు



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని కొండ సత్యాలక్ష్మీ ఏసీ కన్వెన్షన్ హాల్‌లో తెలంగాణ ఓపెన్ కరాటే ఛాంపియన్, గోజు-ర్యు కరాటే దో అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో కోరుట్లకు చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే విద్యార్థులు 8మంది కటా, కుమ్మితే సీనియర్ జూనియర్ విభాగం పోటీ పడ్డారు. ఈ పోటీల్లో మోక్షిత, దుర్గారోహిత్‌లు గోల్డ్, రోహిత్, మధురిమ, శంకర్, మహావీర్, రుషిత్, నిశాంత్ కాంస్య, నిషేత్, శంకర్, మధురిమలు వెండి పతకాలు సాధించారు. గెలుపొందిన క్రీడాకారులను చీఫ్ ఆర్గనైజర్ సురభి అన్వేష్, టోర్నమెంట్ ఆర్గనైజర్ సురభి వేణుగోపాల్‌లు పతకాలు అందజేశారు. పతకాలు సాధించిన విద్యార్థులను కరాటే కోచ్ అల్లె రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## లియో ప్రధాన కార్యదర్శి రక్తదానం

**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని న్యూలైఫ్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఓ మహిళకు అత్యవసరంగా ఓ-పాజిటివ్ రక్తం అవసరమైంది. లియోక్లబ్ నాయకుడు ఎండ.అమేర్‌ను సంప్రదించగా, లియో క్లబ్ ప్రధాన కార్యదర్శి చాడ శివ రక్తదానం చేసి ఆదుకున్నాడు. అలాగే పట్టణంలోని సాధన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పొట్ట లహరి అనే మహిళకు ఏ-పాజిటివ్ రక్తం అవసరం కాగా సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు ఆధ్వర్యంలో సభ్యులు నవతేజ్, నరేష్‌లు రక్తదానం చేసిన ఆదుకున్నారు. రక్తదానం చేసిన యువకులను ఆస్పత్రి సిబ్బంది, క్లబ్ సభ్యులు, రోగి బంధువులు అభినందించారు.



## అంగన్‌వాడీ సెంటర్‌లో సీమంతాలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలోని రహమత్‌పుర-2లోని అంగన్‌వాడీ సెంటర్‌లో సామూహిక శ్రీమంతాలు చేపట్టారు. పోషన అభియాన్ క్యాక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు ఈ వేడుకలు నిర్వహించారు. గర్భిణీలకు పూలు, పండ్లు అందజేశాఉ. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు చింత అరుణ, చోడ పుష్పలతలు మాట్లాడుతూ మహిళలు, శిశువులు సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గర్భిణీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి సరైన బుద్ది చెబుతాం

**కథలాపూర్, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంగపుత్రులను అవమానించారని, వారికి రాబోయే రోజుల్లో సరైన బుద్ది చెబుతామని గంగపుత్ర సంఘ మండలాధ్యక్షుడు కల్లెడ గంగాధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి తలపెట్టిన దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 8న చెరువు కట్టమీద మైసమ్మకు వల పందిరులు వేయాలని, ముఖ్యమంత్రి పిలుపునిచ్చారని, ఇట్టి కార్యక్రమాన్ని బహిష్కరించాలని గంగపుత్రులకు పిలునిచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లెడ శేఖర్, దేశవేని గంగాధర్, రాహుల్, లింగేశ్వర్, ప్రసాద్, దశరథం, గంగారాం, నర్సయ్య, రాజేశ్, శంకర్, నరేష్, జలేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యుత్ సమస్యలు తొలగిపోయాయి

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** సమాఖ్య రాష్ట్రంలో విద్యుత్తు కోతలతో సామాన్య ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు పూర్తిగా తొలగిపోయాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రగతి దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు వ్యక్తులు రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తున్నారని,వరి కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది కొనుగోలు చేస్తున్నటప్పటికీ రాజకీయం చేయాలనే ఉద్దేశ్యంతో వరి ధాన్యాన్ని రోడ్లమీద పోస్తూ నిరసన తెలుపడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.కమలాపూర్ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రంలో 20 వేల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అలాంటిది కేవలం ఆ ఒక్క రైతుకు సంబంధించిన వరి ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయమని,నిరసన అనేది ప్రభుత్వంపై కావాలనే బురద జల్లే ఉద్దేశ్యంతోనే అలా చేశారని దాని వెనుక దొంగలు ఎవరున్నారో గుర్తించాలని పేర్కొన్నారు.కాంగ్రెస్,బిజెపి నాయకులు కేవలం మాటల వరకు మాత్రమేనని,ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ప్రజలకు ప్రయోజనం కలిగించే పనులను గుర్తించరని విమర్శించారు.గత ప్రభుత్వాల పాలనలో రైతులు ఎన్నో కష్టాలు పడేవారని,రైతుల కష్టాలను ముఖ్యమంత్రి కెసిఆర్ గుర్తించి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తున్నారని పేర్కొన్నారు.రైతులకు మేలు జరిగేలా రైతుబంధు,రైతుభీమా పథకాలను అమలు చేస్తున్నారని,దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో పాలన కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,విద్యుత్ శాఖ ఎస్ఈ సత్యనారాయణ,స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,ఎంపిపిలు చిట్టిబాబు,కరుణశ్రీ,జెడ్పిటిసి సభ్యులు అరుణ,పద్మ విద్యుత్ శాఖ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఘనంగా 24వ వార్షికోత్సవం

జగిత్యాల,ప్రభాతవార్త :

శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఘనంగా 24వ వార్షికోత్సవంలో భాగంగా మూడో రోజు సోమవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, గౌరీ పూజ,సహస్ర కలశ స్థాపన, సహస్ర కలశఅభిషేకం,శ్రీ లక్ష్మి నారాయణ సహిత రుద్ర హోమం,పూర్ణాహుతి,విమానోపరి కుంబా భిషేకం, లక్ష పుష్పార్చన, హారతి, మంత్ర పుష్పం,అనంతరం అన్నదానం జరిగింది.ఈ కార్యక్ర మాలన్ని ప్రముఖ జ్యోతిష్య, వాస్తు, పౌరాణిక,వేద,పండితులు శ్రీ నంబి వేణు గోపాల చార్య కౌశిక,ప్రత్యక్ష పర్యవేక్షణలో,శ్రీ సుగుణానంద స్వామి విజయవాడ వారి



పర్యవేక్షణలో జరిగాయి.ప్రముఖ పౌరాణిక,వేద పండితులు శ్రీ తిగుళ్ల విశు శర్మ,ఆలయ ప్రధాన అర్చకులు వేనయ్య బృందంతో కార్యక్రమాలు నడిచాయి.సాయంత్రం సహస్ర దీపాలంకరణతో కార్యక్రమాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు,అధ్యక్షులు డా.సతీష్‌కుమార్,నాగుల కిషన్‌గౌడ్, మారకైలాసం,పురుషోత్తం రావు, రామ్‌కిషన్ రావు, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం,సత్సంగ్ సభ్యులు,పుర ప్రముఖులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో 1993 - 94 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వారు చదువుకున్న పాఠశాలలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. 29 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకుని తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. గురువులతో కలిసి విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో కలిసి తిరిగి పూర్వ అనుభవాలను స్మరించుకున్నారు. తమకు విద్యా బోధనలు నేర్పించిన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమౌళి, సంపత్, కళావతి, మేరీ, భాగ్యమ్మ, పూర్వ విద్యార్థులు రమాదేవి, జక్కు రమ, సరళ, సుమలత, అమరావతి, ఉష, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు శ్రీమంతాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని సవరాల వాడ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపివో వీరలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీగా ఉన్నప్పుడు నుండే పోషకాహారం తీసుకోవాలని,తద్వారా పుట్టబోయే బిడ్డకు ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాదించిన వారవుతారని అన్నారు.పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించడంతో పాటుగా,ప్రతి అంగన్వాడీ కేంద్రంలో,ఇంటిలో అందరూ న్యూట్రిగార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని ఆకుకూరలు,కూరగాయలు సీజన్ ఫ్రూట్స్ తినాలని,తల్లులు పిల్లలు పోషణ స్థితి గురించి తెలుసుకోవాలని వివరించడం జరిగింది.ఒక మహిళా గర్భం దాల్చినప్పటి నుండి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల నిండే వరకు కూడా చాలా కీలకమైన దశ అని,ఈ దశలోనే ఎక్కువగా మానసిక,శారీరక అభివృద్ధి జరుగుతుందని జీవితంలో మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ రాణి,జానకి అంగన్వాడీ టీచర్లు లక్ష్మి,సీమ పర్వీన్,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలి

### -కమీషనర్ జగదీశ్వర్ గౌడ్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

ప్రజలు ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ సంబంధిత వస్తు వుల వాడకం తగ్గించి పర్యా వరణాన్ని పరి రక్షిం చాలని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురష్కరించుకుని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి నీరు అందించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వాడకం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని ప్రతి ఒక్కరు నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగంచారాదని ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జ్యూట్ బ్యాగులను వాడలన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ కాకతీయ కార్యక్రమంపై ఉపన్యాస పోటీ

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ రాష్ట్ర ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం రోజున కళాశాల విద్యార్థులకు మిషన్ భగీరథ కార్యక్రమంపై ఉపన్యాస పోటీని నిర్వహించడం జరిగింది.ఈ పోటీలో ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొని మిషన్ భగీరథ కార్యక్రమంపై చాలా చక్కగా ఉపన్యాసించారు.విజేతలకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందజేయడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ ఎం.సంజీవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా.పి.తిరుపతి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చేపలు పట్టే జన్మహక్కు గంగపుత్రులదే

### కెసిఆరే అసెంబ్లీ సాక్షిగా చెప్పారు

### గంగపుత్రుల కులవృత్తిని పంచడమేంటి..?

### గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంఘం అధ్యక్షులు తిరుపతి

జగిత్యాల,ప్రభాతవార్త :



తర తరాలుగా యుగయుగాలుగా చేపలు పట్టే జన్మహక్కు గంగపుత్ర గుండ్ల కులస్తులదని ఇదే మాటను ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినా గంగపుత్రులకు తీరని అన్యాయం జరుగుతోందని గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల తిరుపతి అన్నారు.సోమవారం దుబాయ్‌లో ఆసంఘ సభ్యులతో తిరుపతి సమావేశం నిర్వహించారు.ఆ తదుపరి జగిత్యాల ప్రెస్‌క్లబ్‌కు ప్రకటన పంపారు.ఇందులో చేపలు పట్టే జన్మహక్కు గంగపుత్ర గుండ్ల కులస్తులకే ఉందన్నారు.ఇదే మాటను ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో ప్రకటించారన్నారు.కానీ గంగ పుత్రుల జన్మహక్కులో ముదిరాజ్‌లతో పంచుకోవడం బాధాక రమన్నారు. మత్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ పదవిని పిట్టల రవీంధర్‌కు ఇవ్వడాన్ని గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.బిఆర్ఎస్ పార్టీలోని గంగపుత్రులకు ఎవరికి ఇచ్చినా సంతోషించే వారమని తిరుపతి పేర్కొన్నారు.ఇప్పటికైనా గంగపుత్రుల గుండ్ల కులస్తుల జన్మహక్కును రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని అప్పుడే గంగపుత్రులకు న్యాయం జరుగుతుందని తిరుపతి పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాక్షులు తోకల శంకర్,కార్యదర్శి బోరే ఇందయ్య గంగపుత్ర, కోశాధికారి సముద్రాల నరేష్,మేడి రమేష్,గుమ్ముల శ్రీనివాస్,గౌరవ సలహాదారులు పల్లికొండ రాములు,బింగి రాజు,బోరే రాజన్న,హనుమంతుపల్లి అధ్యక్షులు బింగి పోషన్న,సభ్యులు కమలాకర్,రేకులపల్లి అధ్యక్షులు శేఖర్ కొంద్రు,పందిరి చంద్రయ్య పాల్గొన్నారు.

## భూ తగాదాలతో అన్నను చంపిన తమ్ముడు

బుగ్గారం,ప్రభాతవార్త :



బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామానికి చెందిన విడగొట్టు తిరుపతి (45)ని భూ కక్ష కారణాల వలన తమ్ముడు శ్రీనివాస్ అతి దారుణంగా ఆదివారం అర్ధరాత్రి బండరాల్లతో కొట్టి చంపిన ఘటన వెలుగు చూసింది.ఇంటి బయట ఒంటరిగా నిద్రిస్తున్న తిరుపతిపై తమ్ముడు రోకలి బండతో తలపై కొట్టడం వలన తలకు బలమైన గాయం కావడంతో తిరుపతి సంఘటన స్థలంలోనే మృతి చెందాడని తండ్రి వీరయ్య తెలిపారు.ఈ ఘటనపై బుగ్గారం పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై సందీప్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.అన్నదమ్ముల మధ్య ఉన్న ఆస్తి తగాదాలే హత్యకు కారణమై ఉండవచ్చని స్థానికులు చెబుతున్నారు.

## ఘనంగా గర్భిణిలకు శ్రీమంతం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి ఐసిడిఎల్ ప్రాజెక్ట్ పరిధిలోని 2వ, 6వ వార్డులైన సాయిరాం కాలనీ, ఇందిరానగర్‌లలోనిఅంగన్‌వాడీ సెంటర్‌లలో గర్భవతులకు, ఐసిడిఎస్ సిడిపిఒ తిరుమలదేవి, సూపరవైజర్ శోభరాణి ఆధ్వర్యంలో గర్భిణిలకు సోమవారం శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నెలనెలా గర్భిణిలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని రెండు టిటిలు తప్పనిసరిగా ఇప్పించుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని ఆకుకూరలు, పండ్లు, బెల్లం, పల్లిపట్టిలు రోజు అంగన్‌వాడీలో ఒక పూట భోజనంతో పాటు చిరుధాన్యాలు తీసుకోవాలని తెలిపారు. నార్మల్ డెలివరీ చేయించుకోవాలని గర్భిణిలకు, తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, పద్మ, విజయలక్ష్మి, అమృత, గర్భిణిలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా శ్వేత బాధ్యతల స్వీకరణ

వెల్గటూర్,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల నూతన ఎస్సైగా కొక్కుల శ్వేత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కథలాపూర్ ఎస్సైగా విధులు నిర్వహించిన ఈమె బదిలీపై ఇక్కడికి వచ్చారు.గతంలో ఇక్కడ పని చేసిన ఎస్సై నరేష్ కుమార్‌ను జిల్లా ఎస్పీ విఆర్ (వేకెన్సీ రిజర్వ్)కు పంపారు.నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎస్సై శ్వేతకు పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మెటుపల్లి వార్త

# నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ

## -బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. సోమవారం మండలంలోని వెల్లుల్ల గ్రామంలోని కెఎన్ఆర్ గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన విద్యుత్ విజయోత్స కార్యక్రమాల్లో ఎమ్మెల్యే విద్యా సాగర్‌రావు పాల్గొనగా ఆయనను అధికారులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆహ్వానించారు. ముందుగా విద్యుత్ సిబ్బంది పట్టణంలో బైక్ ర్యాలీ చేపట్టారు. కాగా విధుల్లో మృతి చెందిన విద్యుత్ సిబ్బందికి ఎమ్మెల్యే రెండు నిమిషాలు మౌనం పాటించి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావానికి ముందు రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి అస్తవ్యస్తంగా



ఉండేదని తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ సిఎంలు రాష్ట్రం ఏర్పడితే కరెంట్ ఇబ్బందులతో లాంతరులు పట్టుకుని తిరగాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఎద్దేవా చేసినట్లు గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు వేసవికాలంలో అప్పుడే పుట్టిన బిడ్డ కూడ కరెంట్ కోతలతో వేడిని తట్టుకోని ఇబ్బందులను ఎదుర్కొందని జడ్పి చైర్‌పర్సన్ తెలిపారు. కానీ రాష్ట్రం ఆవిర్భావం తరువాత సిఎం కెసిఆర్ తొలి ప్రాధాన్యత విద్యుత్ రంగం బలోపేతానికి కృషి చేశారాన్నారు. ఎలాంటి భేషరతులు లేకుండా దేశంలోనే 24గం.ల పాటు వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన కరెంట్ ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని తెలిపారు. సిఎం కెసిఆర్ ముందు చూపుకు నిదర్శనంగా ఆర్థిక, పారిశ్రా మిక, ఐటి లాంటి అని రంగాలకు గుండెకాయలగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడంతో ఐటి మంత్రి కెటిఆర్ వలన రాష్ట్రంలో అనేక కంపెనీలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా 24గం.ల విద్యుత్ అందించడంలో విఫలం చెందారాని ఎమ్మెల్యే తెలిపారు. విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది కృషితోనే 24గం.ల విద్యుత్ సరఫరా అందివ్వగలుగుతున్నామని తెలుపుతూ విద్యుత్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, ఆర్డీఒ వినోద్‌కుమార్, డిఎస్పి రవీంధర్‌రెడ్డి, విద్యుత్ ట్రాన్స్‌కో డిఈ గంగారాం, ఎడి మనోహర్, అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు, పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో వైభవంగా ఎల్లమ్మ బోనాల పండుగ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో గౌడ కులస్థులు తమ ఆరాధ్య దైవం అయిన ఎల్లమ్మ వేడుకలను రెండేండ్ల కొకసారి జరుపుకుంటారు. అందులో భాగంగానే సోమవారం ఆ గ్రామ గౌడ కులస్థుల మహిళలు బోనాలతో ఊరేగింపుగా బయలు దేరి గ్రామ చివర్లో గల ఎల్లమ్మ దేవాలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బోంగోని ఎల్లయ్య, పైడిమల్ల శ్రీనివాస్, కుమార్, సమ్మయ్య, నవీన్ తో పాటు గౌడ పెద్దలు, కులస్థులు పాల్గొన్నారు.

## నాలుగు దశాబ్ధాల ప్రస్థానం మోడ్రన్ సెలూన్ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:



రెక్కల కష్టమే పెట్టుబడిగా పెట్టి నాలుగు దశాబ్ధాలు మోడ్రన్ సెలూన్ నడిపించి జీవనోపాధి పొందినట్లు మార్గం సెలూన్ నిర్వాహకులు ముత్యాల రాజయ్య అండ్ బ్రదర్స్ తెలిపారు. వార్షికోత్సవాన్ని విజయ వంతం చేయాలని వారు కోరారు. మడిపల్లి గ్రామానికి చెందిన ముత్యాల రాజయ్య అండ్ బ్రదర్స్ గత 40 సంవత్సరాల క్రితం స్వగ్రామాన్ని వదిలి బ్రతుకుదెరువు కోసం నాయి బ్రహ్మణ వృత్తిని చేపడుతూ తన కుటుంబాన్ని పోషించుకోవడమే కాకుండా వినియోగదారులకు విశేష సేవలందించడం కోసం జమ్మికుంట వచ్చి మోడ్రన్ సెలూన్ పేరుతో ప్రస్థానం మొదలు చేసి వినియోగదారులకు సేవలందిస్తూ మన్నలను పొందుతూ అహర్నిశలు కష్టపడుతూ అందుబాటులో ఉంటున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఈనెల 6 మంగళవారం రోజున పాత అంబేద్కర్ ఖాదీ కాంప్లెక్స్ నందు తమ మోడ్రన్ సెలూన్ 40 సంవత్సరాల వార్షికోత్సాన్ని నిర్వహించబోతున్నామని తెలిపారు. కావున వినియోగ దారులు శ్రేయాభిలాషులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మన ఊరు - మన చెరువు తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా ఈనెల 8న మన ఊరు మన చెరువు కార్యక్రమం నాయిని చెరువు దగ్గర సాయంత్రం 5 గంటలకు బతుకమ్మ బోనాలతో సంబరాల ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న భారత్ బచావో జగిత్యాల జిల్లా సదస్సును విజయవంతం చేయండి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



భారత రాజ్యాంగాన్ని సమూలంగా నిర్జివ్యం చేసి మన సంస్కృతిని మళ్ళీ ఈదేశంలో కొనసాగించాలని కుట్రలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలన సెక్యూలరిజాన్ని కాపాడాలని మనువాద పాసిజానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఈనెల 10న జగిత్యాల జిల్లా కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10.30ల నుండి చేపట్టనున్న భారత్ బజావో సదస్సును విజయవంతం చేయాలని ప్రజాసంఘాల జెఎసి రాష్ట్రకార్యనిర్వహక అధ్యక్షుడు పేట భాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం మల్లాపూర్ మండల కేంద్రంలో, మండలంలోని రేగుంట గ్రామంలో పలు సంఘాల ప్రజాప్రతినిధులతో కలిసి భారత్ బచావో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పే భాస్కర్‌తో పాటు సిపిఐ రాష్ట్ర నాయకులు చెన్నవిశ్వనాథం, అద్యాత్మిక బోధకుడు మహ్మద్ షేక్ హుస్సేన్, భారత్ బచావో జిల్లా కో ఆర్డినేటర్ పిట్టల నారాయణ, రేగుంట సర్పంచ్ కుందేళ్ళ నర్సయ్య, టిఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు పెద్దిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎండి రఫీ, కోటగిరి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (మాతాశిశు) లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా జన్మదినం సందర్భంగా సాయి ఐటిఐ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రోగులకు పండ్లు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ, సాయి ఐటిఐ కళాశాల చైర్మన్ లింగమూర్తి, కౌన్సిలర్లు జుంబర్తి రాజ్‌కుమార్, కుసరి అనిల్, యూత్ అధ్యక్షులు కత్రోజ్‌గిరి, శేఖర్, మదన్, నాయకులు, కూతురు శేఖర్, ఎనుగుల రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం నర్సారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన జాగృతి నాయకులు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని కొనరావుపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, సీనియర్ నాయకుడు గడ్డం నర్సారెడ్డి ఇటీవల కేదారనాథ్ యాత్రకు వెళ్ళి అకస్మికంగా మృతి చెందగా సోమవారం కొనరావుపేట గ్రామంలో గడ్డం నర్సారెడ్డి కుటుంబ సభ్యులను తెలంగాణ జాగృతి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గణవేని మల్లేష్‌యాదవ్ పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట జాగృతి నియోజకవర్గ కన్వీనర్ పోతారపు రమేష్, జిల్లా కో కన్వీనర్ మ్యాడపు సతీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## న్యాయవాదికి ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

తెలంగాణ జిల్లా అడ్వకేట్ కో ఆపరేటివ్ సోసైటీ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు న్యాయవాది కాసుగంటి లక్ష్మణ్‌కుమార్‌ను కో ఆపరేటివ్ సోసైటీ డైరెక్టర్ అబ్దుల్ ఆఫీజ్, మెట్‌పల్లి మాజీ బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు కొమొరెడ్డి లింగారెడ్డిలు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, సోసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇళ్ళకు పట్టాలు అందజేయాలని తహసీల్దార్‌కు వినతి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 58,59 జీవో ప్రకారం ప్రభుత్వ భూములను ఇళ్ళ పట్టాలు అందించే విధంగా నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలోని 4వ వార్డు సాయిరాం కాలనీలో 75 ఇళ్ళకు పట్టాల అందజేయాలని కోరుతూ కౌన్సిలర్ అంగడి పురుషోత్తం ఆధ్వర్యంలో దరఖాస్తులను సోమవారం తహసీల్దార్ సత్యనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాడకట్టు సంఘం అధ్యక్షుడు ఒంటెల మధు, ఉపాధ్యక్షుడు రంగు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## తూకంలో అవకతవకలు..!

# పరేషాన్‌లో రేషన్ డీలర్..!

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
పేదలకు అందించే రేషన్ బియ్యంలో తూకంలో తేడాలు వస్తున్నాయి. సాధారణంగా 50 కిలోలు ఉండవలసిన బియ్యం బస్తాలు దాదాపు 3 నుండి 4 కేజీలు తక్కువ రావడంతో తమపై భారం పడుతుందని రేషన్‌షాపుకు రావలసిన కోట సరిగా రావడం లేదని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలకు 3 నుండి 4 క్వింటాలను తరుగు వస్తుందని రేషన్ డీలర్లు ఆందోళన చెందుతున్నారు. మిల్లర్లు రేషన్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించే సమయంలో అవకతవకలు జరుగుతున్నాయని రైస్ మిల్లు నుండి ఎంఎల్ఎస్ పాయింట్‌కు ఎంఎల్ఎస్ నుండి రేషన్ షాపుకు తరలించే క్రమంలో లోడింగ్,ఆన్ లోడింగ్ సమయంలో వే బ్రిడ్జి




కాంట వేయవలసిన అధికారులు బస్తాల లెక్కన రేషన్ షాపులకు సరపర చేసే క్రమంలో బియ్యం చేతులు మారి రేషన్ డీలర్లకు నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని పలువురు డీలర్లు కోరుతున్నారు.

**తహసీల్దార్ వివరణ:**
రేషన్ డీలర్ల సమ్మె విషయమై తహసీల్దార్ మధుసుధన్‌రెడ్డిని సోమవారం వివరణ కోరగా డీలర్లు సమ్మె చేస్తున్న విషయం అసలు తనకు తెలియనే తెలియదన్నారు. డీలర్లు సమ్మె చేస్తున్నట్లు తనకు ఏలాంటి ముందస్తు నోటీస్ ఇవ్వలేదన్నారు. బియ్యం సరఫరా సివిల్‌సప్లయే చూసుకుంటుందన్నారు. నాల్గు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా డీలర్లు తమ సమస్యల సాధనకై సమ్మె నిర్వహిస్తున్న విషయం స్థానిక అదికారులకు తెలువకపోవడం ఇక్కడ విశేషం.




## రేషన్‌డీలర్ల సమ్మెతో నిలిచిన బియ్యం పంపిణీ

### గంభీరావుపేటలో తెరుచుకోని రేషన్‌షాపులు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
రేషన్ డీలర్ల సమ్మెతో ప్రతినెల రేషన్‌కార్డుదారులకు అందాల్సిన బియ్యం పంపిణి నిలిచిపోయింది. దీర్ఘకాలిక సమస్యల సాధనకై గత ఐదు రోజులుగా రేషన్‌డీలర్లు సమ్మె నిర్వహిస్తున్నారు. గంభీరావుపేట మండల వ్యాప్తంగా 29 రేషన్‌షాపులు ఉండి, 14,415 రేషన్‌కార్డులకు గాను, 2589 క్వింటాళ్ల బియ్యం ప్రతి నెల పంపిణి చేస్తున్నారు. ప్రతి నెల ఒక్కటవ తేదిలోపు సివిల్‌సప్లయి గోదాం నుండి మండలంలోని ఆయా రేషన్‌డీలర్లకు బియ్యం పంపిణి కావల్సి ఉండగా ఇప్పటి వరకు డీలర్లకు బియ్యం అందలేదు. మండల వ్యాప్తంగా రేషన్‌డీలర్లు సమ్మెలో పాల్గొని డీలర్లు గోదాం పాయింట్ వద్ద వెలిముద్ర పెట్టకపోవడంతో రేషన్‌షాపులకు ఇప్పటి వరకు బియ్యం చేరుకోలేదు. ప్రతి నెల మూడవ తేది నుండి ప్రతి రేషన్‌కార్డుదారునికి బియ్యం పంపిణి చేయాల్సి ఉండగా, డీలర్ల సమ్మెతో రేషన్‌షాపులు నేటివరకు తెరుచుకోలేదు. పంపిణి వ్యవస్థ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. రేషన్‌డీలర్లు సమ్మె చేస్తున్నట్లు నిరక్షురాసులైన కొంత మంది ప్రజలకు తెలువకపోవడం, ప్రభుత్వం ప్రతి నెల పంపిణి చేసే రేషన్‌బియ్యం పైననే ఆధారపడి జీవిస్తున్న కొంత మంది ప్రజలు బియ్యం ఎప్పుడు ఇస్తారని డీలర్ల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి డీలర్ల సమ్మెతో ఈ నెల సామాన్యులకు అందాల్సిన బియ్యం ఆలస్యంగా అందే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

### డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
నర్యానరణాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించాలని డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరు పర్యావరణపై అవగాహన కల్గి ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరు 10 మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్లాస్టిక్‌రహిత పర్యావరణాన్ని ఏర్పర్చాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, అధ్యాపకులు కృష్ణమూర్తి, ధర్మపురి, వాణి, మనోహర్, శ్రావణ్‌కుమార్, ఆదివిష్ణు, శ్రీనివాస్, అంజనేయులు, కృష్ణప్రసాద్, విజయ్, రాజేష్, ఉమారాణి, శైలజ, భాగ్యలతో పాటు విధ్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై అధికారుల ప్రతిజ్ఞ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అధికారులు సోమవారం ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీఓ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణపై ఈ సందర్భంగా సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ రాజశేఖర్, +ఉపాధిహామి ఏపీఎం అరుణలతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.




## గంభీరావుపేట డీగ్రీ కళాశాలలో అదునాతనమైన సదుపాయాలు

### నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
అన్ని రకాల మౌలిక సదుపాయాలు, అదునాతనమైన కంప్యూటర్ ల్యాబ్స్ ఉన్న గంభీరావుపేట మండల కేంద్రంలోని డీగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డీగ్రీ కళాశాల ఆడ్మీషన్ల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఇంటర్ పూర్తయిన విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్ళకుండా దోస్త్‌లో మొదటి ప్రాధాన్యతక్రమంలో గంభీరావుపేట కళాశాలకు ప్రాధాక్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిప్సిపాల్ విజయలక్ష్మిలతో పాటు అధ్యాపక బృందం, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల ను గుర్తించి వాటి లిస్టు ఇచ్చుట గురించి తహశీల్దార్ కు వినతి

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలం తహశీల్దార్ కార్యాలయంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పల్లె రాకేష్‌ల ఆధ్వర్యంలో సమాచారం చట్టం కింద మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూమి లిస్టు గురించి సమాచార చట్టం కింద తహశీల్దార్ కె. రమేష్ కు దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి స్వామి మాట్లాడుతూ.... మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములను గుర్తించి వాటి రికార్డు లిస్టును ఇవ్వాలని తహశీల్దార్ కు దరఖాస్తు అందజేశామని అదే విధంగా ఆ ప్రభుత్వ భూములను గుర్తించి ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడానికి సమాచార చట్టం కింద భూముల వివరాలు తెలపాలని తహశీల్దార్ కు దరఖాస్తు చేశామని వారన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### బడిబాటలో ఇంటింటా ప్రచారం



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తల్లి తండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రధానోఫాధ్యాయులు గంద్యాడపు శ్రీనివాస్ కోరారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తాఫనగర్ గ్రామంలో ఉపాధ్యాయ బృందం బదిబాట కార్యక్రమం నిర్వహించారు. అన్నిసౌకర్యాలతో ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నిధ్యాహబోదన అందిస్తుట్లు ప్రతి ఒక్క విద్యార్థి తల్లితండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో విద్యాకమిటి ఛైర్మన్‌తో పాటు ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన మొక్కజోన్న రైతులు.. హుజురాబాద్-పర్కాల్ రహదారిపై రైతుల ధర్నా.. పోలీసుల జోక్యం

**20రోజులుగా కొనుగోలు లేక.. నరకయాతన.. దండుకుంటున్న దళారులు..**
**సర్కార్ కొన్నది 15వేల క్వింటాళ్ళు.. ప్రైవేట్ సంస్థలు కొన్నది ఒక లక్ష క్వింటాళ్లు..**
**క్వింటాకు నాలుగు వందలు రైతును దోచుకుంటున్న దళారులు...**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంతంలో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులనుఅమ్మపోతే అడవిగా.. కొనపోతే కొరవిగా పరిస్థితులు దాపరించాయి. గత ఖరీఫ్ సీజన్లో అతివృష్టి వానల వల్ల పత్తి పంటలు దెబ్బతినడంతో డిసెంబర్, జనవరి మాసాలలో పత్తి పంటను పీకేసి రైతులు మొక్కజోన్న 90రోజుల పంటను అధిక విస్తీర్ణంలో సాగుచేసారు. గత 45 రోజులుగా మొక్కజొన్నలు ఇబ్బడి ముబ్బడిగా మార్కెట్కు వస్తున్న సర్కార్ అనుబంధ సంస్థలైన మార్క్ఫెడ్, డిసిఎంఎస్ సంస్థలు అంతగా ముందుకు రాలేదు. 20రోజుల క్రితం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో డిసిఎంఎస్ (జిల్లా సహాకార సొసైటీ) ఆధ్వర్యంలో మొక్కజోన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ విప్ పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ఆనాటి నుండి అటు కమాలాపూర్, హుజురాబాద్, జమ్మికుంట, సైదాపూర్ వ్యవసాయ మార్కెట్లలో మొక్కజొన్నల కొనుగోళ్లు రైతులను సమస్యల వలలో నెట్టేసాయి. సోమవారం కమాలాపూర్ వ్యవసాయ మార్కెట్లో గత 20రోజులుగా మొక్కజొన్నల కొనుగోళ్ల కోసం పడిగాపులు కాస్తున్న అనేక మంది రైతులు వాళ్ల ఓపిక నశించి హుజురాబాద్-పర్కాల రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. దీనితో ఇరువైపుల వెళ్లవల్సిన వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం కలిగింది. సమాచారం తెలుసుకున్న కమాలాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు.అనంతరం రైతులను ధర్నా విరమింపజేసారు. రైతులు వారి కడుపులో ఉన్న ఆవేదనను సర్కార్ చూస్తున్న చిన్నచూపును, వారు నష్టపోయిన తీరుతెన్నులను కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రభుత్వ పరంగా ఎంఎస్పి ధర క్వింటాల్కు 1962 రూపాయలు దక్కుతాయన్న ఆశతో మక్కజొన్న పండించిన రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో ఆన్లైన్లో నమోదు చేయించి మార్కెట్కు తీసుకువచ్చి మండుతున్న ఎండలో 20రోజులుగా ఆరబోసిన రైతులకు గన్నీ సంచులు(బార్దన్) ఇవ్వకుండా తూకాలు వేయకుండా రైతులను అరిగోసపెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. రబీ సీజన్లో మొక్కజొన్న పండించిన ప్రతి వంద మంది రైతులలో 60మంది రైతులు కౌలుదారులేనని, కౌలుదారులు పండించిన పంటను వ్యవసాయ శాఖ అధికారులు ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో సర్కార్ అమ్ముకోవడానికి వీలులేకపోవడంతో వేలాది మంది రైతులు ప్రైవేట్ వ్యాపార సంస్థలను, దళారులను ఆశ్రయించి రైతులు నిట్టనిలువున క్వింటాల్కు 400రూపాయల నుండి 240 రూపాయల వరకు నష్టపోతున్నారని రైతులు పోలీసులకు వివరించారు. ప్రైవేట్ రంగ సంస్థ అయిన మొక్కజొన్నల కొనుగోలు సంస్థ రైతుల నుండి 1820 రూపాయలకు క్వింటా చొప్పున జొన్నలు కొనుగోలు చేస్తూ సంచికి 30,30 60రూపాయలు, వ్యాట్ 10రూపాయలు కలుపుకుని ఒక రైతు నుండి క్వింటాల్కు 212రూపాయలు దోచుకుంటున్నారు. మొక్కజొన్నలకు మార్కెటింగ్ శాఖలో చెస్ ఫీజు లేనప్పటికి స్నేహ సంస్థ అదర్స్ పేరుతో ఒక శాతం రుసుము, క్యాష్ కటింగ్ పేరుతో మరింత అపరాద రుసుము రైతుల నుండి నిట్టనిలువున దోచుకుంటున్న వారిని అదుపుచేసే పాలకులు గానీ, అధికార యంత్రాంగం గానీ రైతుల పక్షాన నిలవకపోవడం సిగ్గుచేటు. జమ్మికుంట, హుజురాబాద్, సైదాపూర్, ఇల్లందకుంట, కమాలాపూర్, వీణవంక మండలాల నుండి మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రైవేట్ వ్యాపారులు రైతులకు ఉన్న నిబంధనలను క్యాష్ చేసుకుంటూ రైతుల అవసరాలను అనుకూలంగా మార్చుకుని క్వింటాల్కు 1500 మొదలుకుని 1750 రూపాయలు చెల్లిస్తూ లక్ష క్వింటాళ్ల మొక్కజోన్న ధాన్యాన్ని బయటి ప్రాంతాలకు తరలించారు. జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతంలో సుమారు 5000 లారీల మొక్కజొన్న నిల్వలు ప్రైవేట్ గోదాముల్లో అనువైన ప్రదేశాల్లో కుప్పలు తెప్పలుగా నిల్వలు చేసారు. మరికొందరు ప్రైవేట్ దళారులు అతితక్కువ ధరలకు మక్కలు కొనుగోలు చేసి ప్రైవేట్ ప్రౌల్టీఫాం, బిస్కెట్ కంపెనీలకు తరలిస్తూ దందా కొనసాగిస్తున్నారు. అధికంగా మంచి పంట పండిన వరి, మొక్కజొన్న పంటలకు ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి బేషరతుగా మద్దతు ధరలకు కొనవల్సిందిపోయి రైతులను నడిబజారులో రోడ్లపై వదిలివేసారు. అతివృష్టి, అనావృష్టి అంతంతమాత్రంగా పండిన పత్తి (తెల్ల బంగారం)కి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ లేదని, ఎక్స్పోర్టు లేదని, కండికి ధరలేదని, అనేక సాకులతో అక్టోబర్లో 9600రూపాయలు ఉన్న క్వింటాల్ పత్తి, మే మాసానికి 6950 రూపాయలకు పడిపోయింది. రైతుల పక్షపాతి అని చెప్పుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పక్షాన ఎక్కడ నిలిచారో.. ? రైతులు రోడ్లపై ఎందుకు బైఠాయిస్తున్నారో.. అకాల వర్షాలతో రోజుల తరబడి మార్కెట్లో రైతుల ధాన్యం ఎవరి మూలంగా తడుస్తుందో.. పాలక ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం గుండెలపై చేయి వేసుకుని ఆలోచనలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు. రైతుల వద్ద ఇంకా పెద్దమొత్తంలో మొక్కజొన్న పంట చేతికి వస్తున్నది, రోడ్లపై కంకి ఆరబోసి ఉందని, ధాన్యం ఆరబెట్టి ఉందని, ఇండ్లలో మొక్కజొన్న ధాన్యం నిల్వలు ఉన్నాయని ఇంకా నెల రోజుల పాటు మార్కెట్కు మొక్కజొన్న ధాన్యం వస్తాయని ప్రభుత్వ అధికారులు నిబంధనలు తొలగించి ధాన్యం తెచ్చిన రైతుల నుండ నేరుగా మొక్కజొన్న కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మక్కల కొనుగోలు నిబంధనలు ప్రభుత్వం సడలింపు చేయకపోతే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను బహిష్కరిస్తామని మొక్కజొన్న రైతులు కమాలాపూర్లో తెగేసి చెబుతున్నారు.

# గరీబోళ్ల బువ్వకు.. రేషన్ డీలర్ల సమ్మె గండం

**రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన 17200 రేషన్ షాపుల అమ్మకాలు...**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దారిద్రరేఖకు అట్టడుగున ఉన్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు చేయుతనివ్వడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా కుటుంబంలో ఒక వ్యక్తి 6కిలోల చొప్పున బియ్యం సరఫరా చేస్తున్నారు. నాటి ఉమ్మడి రాష్ట్రం మొదలుకుని నేటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వరకు గత 15సంవత్సరాలుగా డీలర్లకు ఒక క్వింటాకు 70 రూపాయల కమీషన్ ప్రభుత్వం చెలిస్తుంది. సమాజంలో మానవ జీవన విధానానికి ఖర్చులు పెరిగిపోయాయని తమకు కూడా కమీషన్ లేదా గౌరవ భృతి చెల్లించాలంటూ గత 5సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ రేషన్ షాపుల డీలర్లు ప్రభుత్వంతో పోరాటం చేస్తున్నారు. గతంలో రేషన్ దుకాణాల ద్వారా 9రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేసేది. అలాంటిది తెలంగాణలో కేవలం ఒక బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారు. సమీప రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో నాలుగు రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేస్తున్నారు. అక్కడి ప్రభుత్వం క్వింటా బియ్యానికి డీలర్లకు 100రూపాయల కమీషన్ చెల్లిస్తుండగా సమీపన ఉన్న రాష్ట్రాలలో కి ్వంటాకు 250 రూపాయలు చెల్లిస్తున్నారు. మరికొన్ని రాష్ట్రాలలో గౌరవ వేతనం చెల్లిస్తున్నారు. తెలంగాణలో ఉన్న ప్రభుత్వ రేషన్ డీలర్లకు కమీషన్ అయిన పెంచాలి.. గౌరవ వేతనం అయిన ఇవ్వాలంటూ జూన్ 1వ తారీఖు నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె మొదలు పెట్టినప్పటికి జూన్ నెల కోటా బియ్యం మే 26వ తారీఖు నుండి రేషన్ షాపులకు వస్తుండడంతో రాష్ట్ర డీలర్ల సంఘం కొంచెం తత్సారం చేసి 5వ తేది సోమవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా 17200 మంది రేషన్ డీలర్లు ప్రత్యేక్ష సమ్మెకు దిగడంతో ఈ జూన్ నెలలో గరీబోళ్ల బువ్వకు... రేషన్ డీలర్ల సమ్మె గండం అడ్డుగా నిలిచింది. రేషన్ డీలర్లు రాష్ట్ర వ్యాప్తంగా గతంలో పలుమార్లు సమ్మెకు నోటీసులు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారు. అయినప్పటికి డీలర్ల సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉండిపోవడంతో ప్రతేక్ష సమ్మెకు దిగాల్సి వచ్చిందని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు రోడ్డ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంమీద తమ డీలర్ల సంఘానికి అపార నమ్మకం ఉందని, ఇప్పటికైనా మానవీయ కోణంలో డీలర్ల సమ్మెకు సానుకూలంగా స్పందించి తమ సమస్యను పరిష్కరించాలన్నారు. క్వింటాకు తమకు 70రూపాయల కమీషన్లో దిగమతి ఖర్చులు, రేషన్ షాపు కిరాయిలు, విద్యుత్ బిల్లులు, ఇతర ఖర్చులతో సతమవుతున్నామని నెలకు 15రోజులు పనిదినాలు అని చెబుతున్న ప్రభుత్వం 30రోజులు పనిచేయించుకుంటున్నదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వం డీలర్లతో చర్చలు జరిపినప్పుడు నలుగురు సభ్యులు గల మంత్రుల కమిటీని నియమించిందని వారు ఇంత వరకు తాడోపేడో తేల్చలేదని వారు వాపోయారు. డీలర్ల సమ్మె పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చ ంద్రశేఖర్రావు పైననే సమస్య పరిష్కారానికి మార్గం ఉన్నదని వారు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి ఆరు రోజులుగా రేషన్ కార్డులు గల లబ్దిదారులకు బయోమెట్రిక్ ద్వారా బియ్యం ఇవ్వడం నిలిపివేసామని తెలిపారు. హుజురాబాద్ డివిజన్లోని జమ్మికుంట, హుజురాబాద్ , కమాలాపూర్, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో సుమారు 300 రేషన్ షాపులు మూతపడ్డాయి. షాపుల చుట్టూ తెల్లరేషన్ కార్డుదారులు ఉదయం, సాయంత్రం ప్రదక్షణలు చేసి తిరిగి వెనుదిరిగిపోతున్నారు.

**రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పంపిణీకి రంగం సిద్ధం.:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లు తమ హక్కుల సాధనకై ఆరు రోజులుగా సమ్మె చేస్తుండడంతో ఎక్కడక్కిడ బియ్యం పంపిణీ నిలిచిపోయింది. రాష్ట్ర రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తహసిల్దార్ ఆధ్వర్యంలో మండలంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ద్వారా రేషన్ షాపుల వద్ద వారిని నియమించి బుధవారం నుండి బియ్యం పంపిణీ చేయించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలియవచ్చింది.



# నిత్య కోతల నుంచి నిరంతర వెలుగులకు విద్యుత్ ప్రగతి ప్రస్థానం

**- దేశంలోనే రికార్డ్ స్థాయిలో రాష్ట్రంలో విద్యుత్ సరఫరా**
**- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్**



**సిరిసిల్ల బ్యూరో, జూన్ 06, ప్రభాతవార్త :** నిత్య కోతల నుంచి నిరంతర వెలుగులు అందిస్తూ రాష్ట్రంలో విద్యుత్ ప్రస్థానం విజయవంతంగా కొనసాగుతోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం సిరిసిల్ల పద్మనాయక పంక్షన్ హాల్లో జరిగిన రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల విద్యుత్ ప్రగతి ఊత్సహాల్లో వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా జరుగుతోందని తెలిపారు. గృహ, వాణిజ్య, పరిశ్రమలు, వ్యవసాయం సహ అన్ని రంగాలకు 24 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని ఇది తెలంగాణ రాష్ట్రం సాధించిన ఘనత అన్నారు. కొత్తగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సబ్ స్టేషన్లు, కొత్త లైన్లు నిర్మించడంతో రాష్ట్ర తలసరి విద్యుత్ వినియోగం 2140 యూనిట్లకు చేరిందని ఇది జాతీయ సగటు 1255 కంటే 70 శాతం అధికమని వివరించారు. సోలర్ పవర్ జనరేషన్లో దేశంలోని అగ్రగామి రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ఒకటని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం 74 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఇన్స్టాల్డ్ కెపాసిటి ఉండగా తెలంగాణ ఆవిర్భవించిన తరువాత సోలార్ ఇన్స్టాల్డ్ కెపాసిటి 6,274 మెగా వాట్లకు పెరిగిందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా 8.46 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని, 27.49 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిసున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థలను విస్తరించడానికి, పటిష్టం చేయడానికి కోట్లాది రూపాయలు వెచ్చించినట్లు పెర్కోన్నారు. గృహ వ్యవసాయ రంగాల సబ్సిడీ కోసం రాష్ట్ర ప్రభుత్వం 11,500 కోట్ల విడుదల చేసిందిని, విద్యుత్ సరఫరా, ఉత్పత్తి కోసం 39,321 కోట్లు ఇన్వెస్ట్మెంట్ చేసిందని వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి లాంటి బహుళ ఎత్తిపోథల ప్రాజెక్టల విద్యుత్ డిమాండ్ మేరకు 6,436 మెగావాట్ల విద్యుత్ సరఫరా వ్యవస్థను నిర్మించడమే కాకుండ నిర్మాణంలో ఉన్న వివిద ప్రాజెక్టలకు అవసరమైన డిమాండ్ కోసం 6,454 మెగవాట్ల విద్యుత్ సరఫరా వ్యవస్థల నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో అవసరమైన 820 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ కోసం ప్రణాళికలు సిద్దం చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ పవర్లూంతో సహ రాష్ట్రంలోని అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్బాబు, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, రైతు బందు సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, వేములవాడ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాదవి, జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సెస్ డైరెక్టర్లు, ఎంపిపిలు, నాయకులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## జపాన్ సకురా సందర్శనకు ఎంపికైన అల్ఫోర్స్ జాతీయ స్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్గ్రహితలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** విద్యార్థులకు అత్యున్నత శిఖరాలను అధిరోదించే విధంగా ప్రేరణ కల్గించాలని, అన్ని విధాలుగా చేయూతనందించాలని, తద్వారా వారికి సృజనాత్మకత పెంపొదించగలుగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్రెడ్డి, స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్కు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిష్టాత్మాక జపాన్లోని సకూర సందర్శనకు అవకాశం వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు వారు ముఖ్యఅతిధిగా హాజరై, మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ఢిల్లిలో నిర్వహింపబడిన జాతీయ స్థాయి ఇన్స్పైర్ అవార్డ్సులో విశేష ప్రతిభను చాటిన అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్కు చెందిన వి.శ్రీహిత ఇంటర్ సెకండ్ ఇయర్, ఎం.పూజశ్రీ ఉవ తరగతి అత్యుత్తమ వారు తయారు చేసిన నమూనాలను వివరించి మన్ననలను పొందడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం వారి సాంకేతిక మంత్రిత్వ శాఖ వారిచే ప్రశంసింపబడి త్వరలో జపాన్లోని సకూరలో చాలా గిఒప్పగా స్పూర్తినింపే విధంగా నిర్వహింపబడే కార్యక్రమానికి ఎంపికవ్వడం వారి ప్రతిభకు పట్టం లాంటిదని హర్షం వ్యక్తం చేవారు. విదేశి పర్యటనకు ఎంపికవటం వల్ల, విశేష ప్రతిభను చాటడం పట్ల కరీంనగర్, పెద్దపల్లి పాలనాధికారుల, విద్యాధికారులు, సైన్స్ అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రశంసనీయమైన ఫలితాలను నమోదు చేసి నూతన చరిత్రను సృష్టించాలని ఆకాంక్షించారు.



# విద్యుత్ వినియోగంలో దేశానికే ఆదర్శం తెలంగాణ



**- 24గంటలు నిరంతరం విద్యుత్ అందించిన ఘనత కేసీఆర్‌ది**

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం విద్యుత్ వినియోగంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలంగాణ వస్తే చీకటిలో ఉంటుందన్న సమైఖ్యవాదుల మాటలు తప్పని రాష్ట్రంలో 24గంటలు నిరంతరం విద్యుత్ సరఫరా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాలుగవరోజు సోమవారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో స్థానికి ఎస్ఎల్‌బి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన తెలంగాణ విద్యుత్ విజయోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటైన మూడు సంవత్సరాల లోపు రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు లేకుండా పోయాయని స్వరాష్ట్రంలో విదు ్యత్ ఉత్పాదక కేంద్రాలను మెరుగుపర్చుకుని రాష్ట్ర ప్రజలకు నిరంతరం 24గంటలు విద్యుత్‌ను అందించే విధంగా చూస్తుందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ 24గంటలు అందిస్తుందని దీనితో రైతులకు సాగునీటి సమస్యలేకుండా పోయిందన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరాతో రైతులు పంటల దిగుబడిని అధికంగా సాధిస్తున్నారని ఆయన అన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా నాయిబ్రాహ్మణులకు, రజకులకు కులవృత్తులు చేసుకునే వారికి ఉచితం 250యూనిట్లు విద్యుత్ అందిస్తుందని, ఎస్సి, ఎస్టీలకు 150 యూనిట్లు ఉచితంగా అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో విద్యుత్ కష్టాలు విపరీతంగా ఉండేవని ఎప్పుడు కరెంటు వస్తుందో ఎప్పుడు పోతుందోతెలియని పరిస్థితి ఉండేదని అర్ధరాత్రి సమయంలో రైతులకు విదు ్యత సరఫరా ఇస్తే అనేక మంది విషపురుగుల బారిన పడి విదు ్యత్ షాక్‌లతోమృతిచెందారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో రైతు రాజుగా బతుకుతున్నాడన్నారు. పెద్దపల్లి ఎంపి బొర్లకుంట వెంకటేశ్‌నేత మాట్లాడుతూ తెలంగాణ విదు ్యత్ రంగం అన్నివిధాలుగా మెరుగుపడిందని వివిధ ఉత్పత్తి సంస్థల ద్వార విద్యుత్‌ను ఉత ్పత్తి చేస్తూ విదు ్యత్ రంగంలో అనేక సంస్కరణలు తీసుకవచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. హైదరాబాద్‌లాంటి మహానగరంలో ఒక్క నిముషం కూడ విద్యుత్ పోకుండా నిరంతరం విదు ్యత్ సరఫరాచేస్తున్న విద్యుత్‌శాఖ వారిని ఆయన అభినందించారు. తెలంగాణ ఏర్పాటైన తరువాత విద్యుత్ రంగంపైన ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక దృష్టిసారించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఇ మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, విదు ్యత శాఖ డిఇ శివరాములు తో పాటు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న విద్యుత్ ఉద్యోగుల ర్యాలీ..:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం విద్యుత్ విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా విదు ్యత్ డివిజనల్ కార్యాలయం నుండి విద్యుత్ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు బతుకమ్మలతో, బోనాలతో డిజె సౌండ్స్‌తో నృత్యాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్‌చౌరస్తానుండి బస్టాండ్ మీదుగా ఎస్ఎల్‌బి ఫంక్షన్‌హాల్‌వరకు ర్యాలీనిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణ ప్రజలను ఆకట్టుకుంది.

## గ్రామ ప్రజల సంక్షేమం కోసమే బొడ్రాయి ప్రతిష్ట

**- ప్రభుత్వ విప్ పాడి కౌశిక్**



**వీణవంక, ప్రభాత వార్త** గ్రామ ప్రజలకు ఎలాంటి మహామ్మరి రాకుండా వారి సంక్షేమం కోసమే భూ లక్ష్మి - మహాలక్ష్మి, బొడ్రాయి ప్రతిష్ట చేయబడుతుందని ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గత మూడు రోజులుగా గ్రామస్థులంతా ఐక్యతతో కులాలతో పాటు మండలంలోని లస్మక్కపల్లి లో గత రెండు రోజులుగా భూ లక్ష్మి - మహాలక్ష్మి, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా సోమవారం విగ్రహ ప్రతిష్ట జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ హాజరై గ్రామ దేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... లస్మక్కపల్లి గ్రామం నిన్నటి వరకు వీణవంకలో కలిసివైన్నటువంటిది ఈ గ్రామాన్ని నా గ్రామం వలే చూసుకుంటానని ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని అన్నారు.

**లక్షా విరాళం అందజేసిన విప్...:** భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి ప్రతిష్టకు గ్రామస్థులకు లక్షా విరాళం అందించారు. ఆయన వెంట ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, వీణవంక సర్పంచ్ నీల కుమార్, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ విజయ లక్ష్మణ్, ఉప సర్పంచ్ గెల్లు శ్రీనివాస్‌తో పాటు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్న సింగరేణి

**- ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ - ఘనంగా దశాబ్ది వేడుకలు**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పాటు తరువాత గత తొమ్మిదేళ్ల కాలంలో సింగరేణి అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందని ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం ఎ.మనోహర్ హాజరయ్యారు. జిఎం కార్యాలయంలో తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటాలకు, స్థానికంగా ఉన్న అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించారు. జాతీయ జెండా ఎగురవేసి, సెక్యూరిటీ సిబ్బంది నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ తెలంగాణ ఈ సంవత్సరం దశాబ్ధి ఉత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుందని, 134 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ దిశానిర్దేశంలో అభివృద్ధి దిశలో దూసుకుపోతుందని అన్నారు. తెలంగాణ ఏర్పాటు తరువాత సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, రవాణా, లాభాలు, టర్నోవర్‌లో అద్భుతమైన వృద్ధిని సాధించిందని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర దశమ వార్షికోత్సవ ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సింగరేణి ప్రగతి రన్‌ను నిర్వహించారు. ఈ రన్ జిఎం ఆఫీస్ నుంచి ఇటాలియన్ స్టాచ్ వరకు సాగింది. రన్‌లో ఒగ్గు కళాకారులు, సేవా సమితి మహిళల కోలాటాలతో, ఉద్యోగుల నృత్యాలతో ఉత్సాహంగా జరిగింది. కార్యక్రమంలో ఏరియా సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్, జిఎం రెస్క్యూ వెంకటేశ్వర్లు, టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఐఎన్‌టియుసి అక్బర్ అలీ, సిఐటియు ఉల్లి మొగిలి, హెచ్ఎంఎస్ దావు రమేష్, సిఎంఓఎఐ తిరుపతి రెడ్డి, ఉన్నతాధికారులు, అధికారులు అబ్దుల్ సలీం, బచ్చ రవీందర్, ధనుంజయ, మురళీకృష్ణ, రాజేంద్ర ప్రసాద్, ఎర్రన్న తదితరులున్నారు.

## పంచబూతాలు జీవ మనుగడకు ఎంతో కీలకం

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** పంచబూతాలైన గాలి, నీరు, నిప్పు, భూమి, ఆకాశము జీవ మనుగడకు ఎంతో కీలకమైనవని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిఎం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులచే పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం ఎక్కువ అయితే చెట్లు పెరగవని, చెట్లు పెరగకపోతే మనకు సరైన ఆక్సిజన్‌ను అందదని, అంతేగాకుండా సకాలంలో వర్షాలు కురవక నీటి కష్టాలు ఏర్పడే అవకాశం ఉంటుందని అన్నారు. ఏరియా సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్, జిఎం రెస్క్యూ వెంకటేశ్వర్లు, టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, సిఎంఓఎఐ తిరుపతి రెడ్డి, ఉన్నతాధికారులు, అధికారులు అబ్దుల్ సలీం, రవీందర్, ధనుంజయ, మురళీకృష్ణ, రాజేంద్ర ప్రసాద్, ఎర్రన్న, వెంకట మోహన్, అనిల్ కుమార్, వేణుగోపాల్, వంశీధర్, సురేష్‌బాబు, పివి.రమణ, ధనలక్ష్మిబాయి, చంద్ర రాజ, జె.సునీత, మండల శ్రీనివాస్ తదితరులున్నారు.

# వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** వ్యవసాయానికి ఉచితంగా 24గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ విజయోత్సవాలను సోమవారం ఎన్టీపీసీ లక్ష్మినర్సింహ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ జాతీయ జెండాను ఎగురవేసి, జ్యోతి ప్రజల్వన చేసి విద్యుత్ విజయోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో 24గంటలు విద్యుత్ అందుబాటులో ఉంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. దేశంలో రైతులకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. సిఎం కెసిఆర్ ముందు చూపుతో, విప్లవాత్మక నిర్ణయాలతో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని అన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రంలో వందలాది సబ్ స్టేషన్లు నిర్మించుకున్నామని అన్నారు. నిరంతరం విధులు నిర్వహిస్తూ వెలుగులు పంచుతున్న విద్యుత్ ఉద్యోగుల సేవలను కొనియాడారు. కులవృత్తిదారుల సెలూన్స్‌కు, లాండ్రీ షాపులకు, దోబీ ఘాట్లకు 250 యూనిట్లు విద్యుత్ ఉచితంగా అందిస్తూ వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, జడ్పిటిసి ఆముల నారాయణ, కమీషనర్ బి.సుమన్ రావు, కార్పొరేటర్లు ఎన్‌వి.రమణా రెడ్డి, కన్నూరి సతీష్ కుమార్, కల్వచర్ల క్రిష్ణవేణి భూమయ్య, దాతు శ్రీనివాస్, కవిత సరోజిని, సర్పంచ్‌లు ధరణి రాజేష్, గంగాధరి దేవమ్మ రాములు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి నాయక్, నాయకులు కాల్వ శ్రీనివాస్, గంగ శ్రీనివాస్ తదితరులున్నారు.



## నేడు రామగుండంలో పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు

**మొదటి పేజి తరువాయి..**



మంగళవారం గోదావరిఖని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్మికుల, చిన్న, మధ్య తరహా పారిశ్రామిక వేత్తల సమక్షంలో పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పారిశ్రామిక ప్రగతి వేడుకలలో తనతోపాటు జిల్లా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ఆర్ఎఫ్‌సిఎల్, ఎన్టీపీసీ, కేశోరాం సిమెంట్, సింగరేణి సంస్థలు, ఇతర పరిశ్రమల ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలలో తెలంగాణకు వస్తున్న పెట్టుబడులు, ఐటి రంగం వృద్ధి, పెరిగిన ఉపాధి అవకాశాలు, టిఎస్ఐపాస్, టీ ఫ్రైడ్, ఐడియా తదితర అంశాలను వివరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**చందుర్తి, ప్రభాతవార్త :**
ఉద్యోగ ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, నాణ్యమైన అత్యున్నతమైన డిగ్రీ విద్య కోసం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని కళాశాల ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలంలోని చందుర్తి, మల్యాల, లింగంపేట గ్రామాలలో విద్యార్థుల ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ 36 సంవత్సరాల సుదీర్ఘ అకాడమిక్ ఎక్సలెన్స్ కలిగి, నాక్ అక్రిడేషన్, ఐఎస్ఓ సర్టిఫికెట్ కలిగిన ఏకైక కళాశాల అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అని, విశాలమైన డిజిటల్ తరగతి గదులు, డాక్టరేట్ నెట్ సెట్ అర్హతలతో సుధీర్ఘ అనుభవం కలిగిన అధ్యాపకులు, డిజిటల్ తరగతుల ద్వారా విద్యాబోధన, డిజిటల్ లైబ్రరీ ఈ కళాశాల ప్రత్యేకతలని పేర్కొన్నారు. విద్యార్థులలో సామాజిక సేవను పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్, పరిశోధన వైపు ప్రోత్సహించడానికి జిజ్ఞాస, విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడానికి యువతరంగం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. టిఎస్ కెసి ద్వారా విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందింపజేసి జాబ్ మేళా ద్వారా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. అకాడమీ ప్రతిభ కనబరిచిన వారికి గోల్డ్ మెడల్ ప్రదానం నగదు ప్రోత్సాహం యూనివర్సిటీ టాపర్లకు లాప్‌టాప్‌లు ప్రదానం చేయబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆనవాయితీకి భిన్నంగా వ్యవహరిస్తున్నారు



**పాలకుర్తి, ప్రభాతవార్త.**
ఆనవాయితీకి భిన్నంగా కేశోరాం వర్కర్స్ రిక్రియేషన్ క్లబ్‌కు ఎన్నికలు జరిపించకుండా భిన్నంగా వ్యవహరిస్తున్నారని పలువురు కార్మికులు సోమవారం కంపెనీ ప్లాంట్ హెడ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. గత కొన్ని సంవత్సరాల నుంచి వర్కర్స్ రిక్రియేషన్ క్లబ్‌కు ఎన్నికలు జరుగుతున్నాయని, దానికి భిన్నంగా ప్రస్తుత యూనియన్ వ్యవహరిస్తుందని కార్మికులు ఈ సందర్భంగా ప్లాంట్ హెడ్‌కు అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. 170 మంది కార్మికులు ప్లాంట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి గతంలో ఏ విధంగానైతే జరిగిందో అదేవిధంగా ఎన్నికలు జరిపించాలని, మాకు ఎవరి పట్ల ఎలాంటి వ్యతిరేకత లేదని, కానీ, ఉన్న సిస్టంకు వ్యతిరేకంగా వ్యవహరించడం పట్లనే తమ అభ్యంతరమని వారు ప్లాంట్ హెడ్‌కు వివరించారు. కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య అధ్యక్షతన పలువురు కార్మికులు ప్లాంట్ హెడ్‌ను కలిశారు. ఎన్నికల్లో ఎవ్వరు గెలిచిన తమకు అభ్యంతరం లేదని, కానీ ఎన్నికలు మాత్రం నిర్వహించాలని వారు ఆయనను కోరారు. ఈ సందర్భంగా ప్లాంట్ హెడ్ ఎన్నికలు జరిపిస్తామని హామీ ఇచ్చినట్లు కార్మికులు పేర్కొన్నారు. సాయంత్రం వారు ఒక ప్రకటనలో ఎన్నికలు ఉన్నత పద్ధతి ప్రకారం జరిపించాలని, లేని యెడల తాము లేబర్ కమీషనర్‌ను, ఇతర అధికారులను కలుస్తామని పేర్కొన్నారు. ప్లాంట్ హెడ్‌ను కలిసిన వారిలో సందవేని పోచమల్లు, జాల మహేష్, ఆసంపల్లి శ్రీనివాస్, చిలువేరి ఓదెలు, కచ్చపాక తిరుపతి, టి.మల్లయ్య, ఎ.గౌరయ్య, ఈ.బాపు, ఎం.రమేష్, బి.తిరుపతి తదితరులున్నారు.

## గురుకుల పాఠశాలకు కిష్టంపేట విద్యార్థుల ఎంపిక

**చందుర్తి, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలో చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఐదవ తరగతి ప్రవేశం కోసం నిర్వహించే గురుకుల ప్రవేశ పరీక్షలో 18 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 14 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని గ్రామ సర్పంచి అంబిరి కల్పన నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కల్పన మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వల్ల 14 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు టీసీలు, స్టడీ సర్టిఫికెట్లు అందించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ చిగుర్ల మల్లేశం, వైస్ చైర్మన్ ప్రసాద్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## రామగుండం ఏరియా న్యూస్ పేపర్ ఏజెంట్స్ అసోసియేషన్ ఎన్నికలు




**గోదావరిఖని, ప్రభాతవార్త.**
రామగుండం ఏరియా న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూటర్స్ (వార్త పత్రికల ఏజెంట్స్) అసోసియేషన్ ఎన్నికలు సోమవారం జరిగాయి. అధ్యక్షులుగా పంజా అశోక్, ఉపాధ్యక్షులు పుట్ట నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా విజయేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా మధుసూదన్, కోశాధికారిగా సదానందం, కార్యనిర్వహక సభ్యులుగా కాల్వ కుమారస్వామి, శ్రీనివాస్‌తోపాటు మరో 25 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
రామగుండం కార్పొరేషన్ 21వ డివిజన్ విద్యుత్ నగర్‌లో ఆదివారం సాయంత్రం భారీ గాలి దుమారం రావడంతో అమ్మమ్మ ఇంటిపైన ఉన్న రేకులు గాలికి లేవకుండా వాటి మీద బరువు పెడుతున్న క్రమంలో ఫిరోజ్ కుమారుడు తాజ్ బాబ కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు.

## ఆరోగ్యం పట్ల గర్భవతులు జాగ్రత్తలు తీసుకోవాలి



**చందుర్తి, ప్రభాతవార్త :**
ఆరోగ్యం పట్ల గర్భవతులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చందుర్తి వైద్యాధికారి అన్నారు. ఏఎన్‌సిడే ను పురస్కరించుకొని చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులతో సోమవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే మంచి పోషకాహారాలతో కూడిన పదార్థాలను తీసుకోవాలన్నారు. గర్భిణీలు అంగన్వాడీ కేంద్రంలోని భోజనం చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులో ప్రసవం జరిగితే తల్లీ బిడ్డలు క్షేమంగా ఉంటారన్నారు. చందుర్తి ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహం ఏర్పాటుకు విరాళం



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు చందుర్తి గ్రామ నివాసి, ఎన్నారై మోతె రాములు సోమవారం రూ.15, 116 విరాళంగా అందజేశారు. అలాగే పోతరాజు పాపారావు 20,016 విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిర్రం తిరుపతి, నాయకులు సిరికొండ శ్రీనివాస్, రాకేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేసిన ఎంపిటిసి రాము

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తంగళపల్లి మండలంలోని నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి పేషెంట్లకు నిత్యావసర సరుకులను చిన్నలింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము సోమవారం అందజేశారు. ఈ మేరకు నిక్షయ్ మిత్ర పోగ్రాములో భాగంగా టిబి పేషెంట్లకు నిత్యావసర సరుకులు ఇవ్వడానికి ఎంపిటిసి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేఖ, సూపర్‌వైజర్ రమాబాయి, ఏఎన్ఎం కరుణ, ఆశ వర్కర్లు లావణ్య, స్థానిక నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు సుభిక్షంగా ఉండేలా దీవించాలి



**- గ్రామ దేవతలను వేడుకున్న జడ్పి చైర్మన్**

**ముత్తారం, ప్రభాతవార్త.**

మంథని నియోజక వర్గ ప్రజలు సుభిక్షంగా ఉండేలా దీవించాలని గ్రామ దేవతలను పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ వేడుకున్నారు. ముత్తారం మండలం సీతంపల్లి గ్రామంలో జరుగుతున్న భూ లక్ష్మి సమేత బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాల్లో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు మన సంస్కృతి సంప్రదాయాలకు గుర్తింపు ఉండేది కాదని, కత్రతో చేసిన బొడ్రాయిలను మాత్రమే ప్రతిష్టించుకునే వారని గుర్తు చేశారు. ఈనాడు ప్రత్యేక రాష్ట్రంలో ఊరూర పాలరాతితో బొడ్రాయి, భూలక్ష్మి సమేత విగ్రహాలను అంగరంగ వైభవంగా ప్రతిష్టించుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. గ్రామాల్లో నిర్వహించుకునే ఊరి ఉత్సవాలు ప్రతి కుటుంబంలో ఆనందం నింపుతోందని, ఎక్కడెక్కడో ఉండే ఇంటి ఆడబిడ్డలు ఈ ఉత్సవాల ద్వారా కలుసుకుంటున్నారని, గతంలో దసరా పండుగకు మాత్రమే ఆడబిడ్డలు వచ్చేవారని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలంతా కలిసి మెలిసి ఐక్యతతో ఊరి ఉత్సవాలు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు.

## నిరుపేద యువతీ వివాహానాకై నిత్యవసర సరుకులు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

గోదావరిఖని గాంధీనగర్‌కు చెందిన బావు లక్ష్మి రాజయ్య దంపతుల కుమార్తె కోమలత వివాహం ఈ నెల 7న జరుగనుండగా వధువు తల్లిదండ్రులు కోమలత పెళ్లి ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దాతల సహాయం కోరుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసి అభ్యర్థించగా, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ స్పందించారు. ఈ మేరకు సోమవారం వారి ఇంటికి వెళ్లి ఆలయ ఫౌండేషన్ సభ్యులు బాకం వర్షిణి సహకారంతో వివాహానికి అవసరమయ్యే నిత్యవసర సరుకులను అందజేశారు. దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని ఆయన కోరారు.

## రోడ్డు మధ్యలో బోరు ప్రమాదాలకు నెలవు



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

మండల కేంద్రం నుంచి పోతుగల్ వైపు తారు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నవి. కాగా శుభోదయ మండల సమాఖ్య వద్ద గల బోరు బావి రోడ్డు మధ్యలో ఉండగా, తారు రోడ్డు పనులు అలాగే కానిచ్చేస్తుండటంతో బోరు మోటారు రోడ్డు మధ్యలో ప్రమాదాలకు నెలవుగా మారింది. అసలే ప్రమాదకర మూల మలుపు ఉండగా, రోడ్డు మధ్యలో బోరు మోటార్‌తో మరింత ప్రమాదకరంగా రహదారి తయారైంది. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు సంభవించక ముందే రోడ్డు మధ్యన ఉన్న బోరు మోటార్ వల్ల వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అలాగే రోడ్డుకు అడ్డుగా ఉన్న కరెంట్ స్థంబాలను తొలగించి, ప్రమాదం పొంచి ఉన్న వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ రైతులకు క్షమాపణ చెప్పాలి

**-ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ సభ్యులు, తెలంగాణ ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:**

తెలంగాణలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతు ఉత్సవాలు జరుపుతున్న ప్రభుత్వం, ఆ రైతు ఉత్సవాలలో ఒక ఎమ్మెల్సి మాట్లాడుతూ.. రైతులు మా పంట నష్టపరిహారం ఎప్పుడు ఇస్తారు అని ప్రశ్నిస్తే, మీకు రైతుబంధు ఇస్తలేరా మల పంట నష్టపరిహారం ఏంటి అని చెప్పేసి రివర్స్‌లో వాళ్లని తిట్టడం ఎంతవరేకు సబబు, ఇంకొకరు ఆయన సివిల్ సప్లై శాఖ మంత్రి మాట్లాడుతూ.. రైతే వెన్నముక తెలంగాణకి, రైతు లేనిదే బిఆర్ఎస్ పార్టీ లేదు అని అంటారు, అలా చెప్పుకుంటున్న మంత్రిని, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాం, రైతులను వెన్నముక ఇరవడానికి బోరానికి బస్తాకి ఐదు కిలోల చొప్పున కట్ చేసుకుంటూ, క్వింటాల్‌కు దాదాపుగా 10 నుంచి 12 కిలోలు కట్ చేసి రైతు వెన్నుముక విరవట్లేదా మీరు చెప్పేసి, ఫార్వర్డ్ బ్లాక్ పక్షాన ప్రశ్నిస్తున్నామని అంబటి జోజిరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నారు. అంతేకాదు ముఖ్యమంత్రి హోదాలోకి వచ్చిన బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వారు ఎకరానికి పదివేలు ఇస్తామని చెప్పేసి దాదాపు 70 రోజులు దాటిపోయిన ఇప్పటివరకు రూ.1 కూడా ఇవ్వని పరిస్థితి, దానికి మీ సమాధానమేందని చెప్పేసి కూడా ప్రశ్నిస్తున్నాం అన్నారు. మీరు ఈ విధంగా ఉంటే ఈ 10వ సంవత్సరంలోనే మిమ్మల్ని ఇంటికి పంపించడానికి రైతులు, ప్రజలు, ఓటర్లు అందరూ కూడా సిద్ధంగా ఉన్నారని కూడా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకర్, రమేష్, పెద్దెలి శేఖర్, ఎంఎస్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి జన్మదిన వేడుకలు



**మల్యాల, ప్రభాత వార్త:**

చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను సోమవారం మల్యాల మండల కేంద్రంలో సోనియా గాంధీ గుడి వద్ద కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల లక్ష్మణ చారి, బిసి సెల్ నాయకులు అంకం భాస్కర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఇమామ్, మాజీ సర్పంచ్ ఎటుపల్లి రాజిరెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలో పోషకాహార విలువలపై అవగాహన



**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలంలోని మల్యాల, గొర్రెగుండం, మద్దుట్ల గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో సోమవారం పోషకాహార విలువలు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజశ్రీ మాట్లాడుతూ.... గర్భిణీలు, కిశోర బాలికలు, బాలింతలు తీసుకోవాల్సిన పోషక పదార్ధాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. కిషోర బాలికలతో రక్తహీనత లేకుండా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, మూడు సంవత్సరాలు దాటితే పిల్లలను ఆటపాటలతో విద్య నేర్పే అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఈ సందర్భంగా కోరారు. అంతేకాకుండా ఆయా కేంద్రాల్లో గర్భిణీలకు శ్రీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిపాలన సౌలభ్యం కోసం పక్కా భవనాలు

## బిట్టుపల్లి పంచాయితీ భవనానికి భూమిపూజ చేసిన జడ్పీ చైర్మన్

మంథని రూరల్ - ప్రభాతవార్త

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యే ప్రణాళికను ఏర్పాటు చేసి పరిపాలన సౌలభ్యం కోసం పక్కా భవనాలు ఎంతగానో దోహదపడుతాయని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం మండలం లోని బిట్టుపల్లి గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించే నూతన గ్రామపంచాయితీ భవననిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న గ్రామపంచాయితీతో పరిపాలన సౌలభ్యం సులువుగా ఉంటుందని భావించి ముఖ్యమంత్రి చిన్న గ్రామపంచాయితీలను ఏర్పాటు చేసిందన్నారు. గ్రామాలు అభివృద్ది చెందితే దేశం అభివృద్ది చెందుతుందన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్దికి ప్రత్యేక దృష్టిసారించింద న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పోగుల సదానందం, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండ్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, ఎంపిటిసి తొంబురపు సుజాత తిరుపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల సమ్మయ్య, మంతెన సదయ్య, ముత్యాల లింగయ్య, కట్టెకోళ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావర్ణాన్ని పెంపొందించాలి




మంథని - ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించే విధంగా చూస్తూ పర్యావర్ణాన్ని పెంపొందించుకోవాలని అటవీశాఖ జిల్లా అధికారి సిహెచ్ శివయ్య అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని అటవీశాఖ కార్యాలయంలో ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావర్ణాన్ని పెంపొందించుటలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా హరిత హారంలో భాగంగా మొక్కలను విరివిగా నాటి అడవులను రక్షించటంలో పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని అటవీక్షేత్రాధికారి శ్రీనివాస్‌రావు, డిఆర్ఓ రమేశ్‌తో పాటు సిబ్బంది శ్రీనివాస్, రామూర్తి, పవన్‌కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఆర్డీవో కార్యాలయంలో జర్నలిస్టులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించాలని అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గువ్వల రమేష్, దాసరి రాజేశం, మాదరబోయిన కిషన్ తదితరులు ఉన్నారు.

## మొక్కలు నాటిన యువజన సంఘం సభ్యులు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని శివ కేశవ ఆలయ ప్రాంగణంలో నెహ్రు యువకేంద్రం, నవతరం యూత్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిషన్ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా పలువురు యువకులు ఈ మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ మొక్కలను నాటి పెంచితే పర్యవరణ పరిరక్షణకు దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నవతరం యూత్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జాగిరి సాయిగణేష్, యువజన సంఘం సభ్యులు చల్లా అనూష్, గంగు సంపత్, ఎమండ్ల రాకేష్, ఆకాష్, తరుణ్, సిద్దు, వేణు,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని గాజులపల్లి గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ కారెంగుల సుధాకర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్ని రకాల పోషకపదార్థాలు అందుతున్నాయని అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు గుడ్లు, పప్పు, బాలామృతం మొదలైనవి అందిస్తున్నారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సునిత, వార్డు సభ్యుడు లింగేశం తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం.. భక్తజన సంద్రం..



వేములవాడ, ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం సోమవారం భక్తజనసంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుండి స్వామివారి దర్శనార్థం అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు ఉద యాన్నే మేల్కొని స్వామివారికి తలనీలాలు సమర్పించి పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకోవడంతో పాటు ఇతర ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తులకు ఎలాం టి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రానున్న ఎన్నికల్లో చొప్పదండి కాంగ్రెస్ కైవసం

### - పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్



చొప్పదండి ప్రభాతవార్త:

రానున్న శాసనసభ ఎన్నికల్లో చొప్పదండి నియోజక వర్గాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుని జెండా ఎగురవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఎన్‌టిఆర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మేడిపల్లి సత్యంకు ప్రజల్లో ప్రజాదారణ ఉందని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అన్నారు. అయన ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టె అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా హైపర్ ప్రతినిధి పెరుమండ్ల గంగయ్య గౌడ్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ పురం రాజేశం, మాజీ సర్పంచ్ మునిగాల సుదీప్ల సుధాకర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, కాంగ్రెస్ యూత్ నాయకులు నిజానపురం చందు, మావురం రాములు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది రాజేందర్, కడారి శంకర్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంబోజి సునిల్, అఖిల్, తిరుపతి, శ్రీనివాస్, బూస బీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న చల్లా

మంథని - ప్రభాతవార్త

హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా సోమవారం హైదరాబాద్‌లోని కోకాపేటలో రాష్ట్ర మంత్రుల ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా శంఖుస్థాపన చేసిన భారత్ భవన్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ అండ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొని పలుఅంశాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చేర్మన్లు పాల్గొన్నారు.



## ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.




భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ) 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగాయి. ఈ సందర్భంగా ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ జెండాను నగర కార్యదర్శి ఆసాల రమ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైె సిపిఐ నగర కార్యదర్శి కె.కన కరాజ్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపీ బ్రిజ్ భూషన్ లైంగిక వేధింపులకు పాల్పడటం అత్యంత దారుణమైన సంఘటన అని, ప్రపంచ క్రీడల్లో మన దేశానికి ఇది ఒక పెద్ద అవమానకరమని, అతన్ని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, భారత మహిళా రెజ్లర్లకు మహిళా సమాఖ్య అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల, కోడం కనకమ్మ, వనపాకల ఓదెమ్మ, లక్ష్మి, సుశీల తదితరులున్నారు.

## 21 కెటిఆర్ కొండగట్టు సభను విజయవంతం చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త:

నియోజక వర్గ పరిధిలోని కొండగట్టు లో ఈ నెల 21న నిర్వహించే రాష్ట్ర పురపాలక శాఖ, ఐటిశాఖమంత్రి కెటి రామారావు సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్ చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ప్రజా ప్రతినిధులకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు కరీంనగర్‌లోని వినోద్‌కుమార్ స్వగృహంలో సమావేశమై వారికి పిలుపునిచ్చారు. పది సంవత్సరాల తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల, మల్యాల, రామడుగు, గంగాధర, బోయినిపల్లి, చొప్పదండి, మండలాల ప్రజా ప్రతినిదులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సేవకు చిరునామా కోలేటి



**- ఘనంగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి జన్మదిన వేడుకలు**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సేవకు చిరునామా తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అని పలువురు నాయకులు అన్నారు. కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలను గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆర్యవైశ్య విద్యా వంతుల వేదిక, ఆర ్య వైశ్య సంఘం, పెద్దపల్లి జిల్లా అవోపాల సంయుక్త ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని వైశ్య భవన్‌లో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి పంచారు. అనంతరం 100 మహిళలకు చీరలు పంపిణీ చేశారు. 200 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. అనంతరం అన్నదానం నర్విహించారు. కార్యక్రమంలో బల్లు చంద్ర ప్రకాష్ గుప్తా, కొమురవెల్లి సుధాకర్, కోలేటి శ్రీనివాస్, చిదురాల రవీందర్, వెంకటేశ్వర్లు, కెశెట్టి శ్రీరాములు, మురళి, కోలేటి రమేష్ తదితరులున్నారు. బిఆర్ఎస్ నాయకులు తడగొండ రాజలింగం, పల్లె రమేష్, బుర్ర సుధీర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో చేపట్టిన వేడుకలకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోలేటి దామోదర్ జన్మదిన కేక్ కట్ చేసి, పంచారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ళ జీవించాలని, ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని వేడుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు కోలేటి శ్రీనివాస్, మనోజ్, కారంగుల రవి, హరీష్, శ్రీను, నిహాల్ సాయిక్రిష్ణ, మహమ్మద్, బాలయ్య, నూతి తిరుపతి తదితరులున్నారు. అదేవిధంగా రామగుండంలోని తబితా ఆశ్రమంలో మద్ది అన్వేష్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోలేటి దామోదర్ సేవా కార్యక్రమాలను ముఖ్య అతిథిగా హాజరైన నాయకులు కోలేటి శ్రీనివాస్ కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి, చిన్నారులకు అన్నదానం నిర్వహించి, కెసిఆర్ కాలనీలో బిర్యానీ ప్యాకెట్లు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుమార్ యాదవ్, వనం సురేష్, సమ్మయ్య, సాధిక్, నిఖిల్, సది, చందు, వెంకటేష్, ప్రదీప్, అజయ్, శ్రీమాన్, సంజీవ్,

# వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందడి

**- నేటి నుండి ప్రారంభం**

**- ఈ నెల 7న కళ్యాణం**

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మ ండలం మూడపల్లి గ్రామంలో స్వయంబూ పద్మావతి గోదాదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్స వాల సందడి నెలకొంది. ఆలయ ద్వితీయ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నుండి గురువారం వరకు మూడు రోజుల పాటు బ్రహ్మోత్స వాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పంచాయతీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.



మంగళవారం రోజున ఆలయంలో ప్రత్యేక పూజా, హోమం కార్యక్రమాలు నిర్వహిస్తారు. బుధవారం ఆలయంలో అంకురార్పణ, రక్షాబంధనం, పుణ్యహవచనం కార్యక్రమాలను నిర్వహించి ఉదయం పదకొండు గంటల 15 నిమిషాలకు స్వామివారి కళ్యాణాన్ని నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. గురువారం బ్రహ్మోత్స వాల ముగింపు రోజు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సర్పంచి చిలుక అంజిబాబు తెలిపారు. బ్రహ్మోత్స వాల కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని సర్పంచ్ కోరారు. ఆలయ నిర్మాణ దాత జెపి రావు, మాజీ సర్పంచి జువ్వాడి అనిల్‌రావు, గ్రామపంచాయతీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్స వాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# ఒకరోజు సాంచెలు బంద్, దీక్షను విజయవంతం చేయాలి

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

జూన్ 7వ తేదీన టెక్స్‌టైల్ పవర్‌లూమ్ కార్మికులు ఒకరోజు సాంచెలు బంద్, 24 గంటల దీక్షను విజయవంతం చేయాలని సిఐటియు పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ పిలుపునిచ్చారు. తంగళపల్లి మండలం టెక్స్‌టైల్ పార్కులో పవర్‌లూమ్ కార్మికుల సమావేశం యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ హాజరై మాట్లాడుతూ బతుకమ్మ చీరలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులకు రావల్సి న 10 శాతం యారన్ సబ్సీ డీ కార్మికులను అందించాలని అధికారులకు వినతిపత్రాలు అందించి ధర్నా కార్యక్రమాలు నిర్వహించినా అధికారులు హామీలు ఇవ్వడం తప్ప ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. కార్మికులకు సబ్సీడీ అందించడం పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ 10 శాతం సబ్సీడీ అందించాలని అదేవిధంగా ప్రభుత్వం కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పనలో భాగంగా గత 10 సంవత్స రాల క్రితం ప్రకటించిన వర్కర్ టూ ఓనర్ పథకాన్ని కూడా కాలయాపన చేయకుండా వెంటనే పూర్తిచేసి కార్మికులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండులతో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జూన్ 7వ తేదీ బుధవారం ఒకరోజు సాంచెలు బందు పెట్టి సిరిసిల్ల జేనేత జౌళిశాఖ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున 24 గంటల దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం



జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్స్‌టైల్ పవర్లూమ్ కార్మికులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం కార్మికులతో బంధు దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యులు అక్కల శ్రీనివాస్, జెల్ల సదానందం, ఆడెపు శుభశేఖర్, రవి, రాజమల్లు, వేణు, శ్రీనివాస్, ఆంజనేయులు, రమేష్, మహేష్, అశోక్, రాజేశం, సతీష్, నాగరాజు, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలను యైటింక్లయిన్‌కాలనీలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వారంత సంతలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అనంతరం మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనంతుల రాజు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని, భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు చిట్టుమల్ల సదానందం, సంకీస సతీష్, కండెం సురేష్, తాటిపల్లి దేవయ్య, పైడ రామయ్య, పైడ సతీష్, పైడ నాగరాజు, రావికంటి నవీన్, రవీందర్,



సాంబమూర్తి, సుబ్బన్న, కాల్వల నవీన్, చెన్నూరు సాయి, చెన్నూరు మధు, వీరారెడ్డి, శ్రీహరి తదితరులున్నారు.

# కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఈ నెల 4న కరీంనగర్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2023 పోటీల్లో గోదావరిఖనికి చెందిన ఒకినావా రెడ్ డ్రాగన్ ఇని స్టిట్యూట్‌కు చెందిన 9 మంది విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో 4 గోల్డ్, 3 సిల్వర్, 4 బ్రాంజ్ పథకాలను సాధించారు. ప్రతిభ కనబరిచిన వారిలో డి.సత్యశ్రీ, ఈ.దివ్య, ఎ.హరిహారం, జి.అన్వేష్, డి.సత్యశ్రీ, ఎ.వర్షిణి, ఎ.సందీప్, హేమంత్ కుమార్‌లు తమ ప్రతిభ కనబరచగా, వారిని ఇన్స్టిట్యూట్ సిహాన్ కె.మొండయ్య, సీనియర్ కోచ్ క్రాంతి కుమార్, విశ్వభారతి చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, తల్లిదండ్రులు అభినందించారు.

# ఘనంగా దళిత రత్న కాంపెల్లి సతీష్ జన్మదిన వేడుకలు



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

దళిత రత్న అవార్డు గ్రహిత, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ జన్మదిన వేడుకలు సోమవారం గోదావరిఖనిలో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ సంఘం నాయకులు మైస రాజేష అధ్యక్షతన ఈ వేడుకలను నిర్వహించారు. రామగుండం కార్పొరేషన్ 49వ డివిజన్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంపెల్లి సతీష్ పాకెట్ మనీ అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి, పిల్లలకు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటూ, ప్రజల సమస ్యల పరిష్కారం కోసం తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్, బిఆర్ఎస్ లక్ష్మినగర్ పట్టణ అధ్యక్షులు నూతి తిరుపతి, జ్యోతి గాంధీ ఫౌండేషన్ అధ్యక్షులు దయాంద్ గాంధీ, సింగరేణి సూపర్ వైజర్ మల్లేష్, అంబేద్కర్ సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, సినీ హిరోల అభిమాన సంఘాల నాయకులు గట్ల రమేష్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో నాయకులు మంథని లింగయ్య, బూడిద రమేష్, కెక్కర్ల సతీష్, సాగరిక తిరుపతి, గద్దల శశిభూషణ్, జావిద్ బేగ్, యాకుబ్, సురేష్, శ్యాం, రాజేష్, రాంబాబు, అంగన్‌వాడీ టీచర్స్ రామలక్ష్మి పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ కన్వీనర్‌గా బూడిద శ్రీకాంత్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



ఎంఆర్‌పిఎస్ యైటింక్లయిన్‌కాలనీ కన్వీనర్‌గా బూడిద శ్రీకాంత్, కో కన్వీనర్‌గా కంబాల తిరుపతి నియమితులయ్యారు. ఎంఆర్‌పిఎస్ రామ గుండం కార్పొరేషన్ ఏరియా అత్యవసర సమావేశం యైటింక్లయి న్‌కాలనీలోని షిర్కె క్వార్టర్స్‌లో బూడిద శ్రీకాంత్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంఆర్‌పిఎస్ రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గుండ్ల రాకేష్, ఎంఎస్‌పి ఇన్‌ఛార్జి మంద రవి కుమార్ హాజరై ఎస్సీ వర్గీకరణ బిల్లుకు వెంటనే చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఆర్‌పిఎస్ రామగుండం కార్పొరేషన్ ఏరియా అడ్ హాక్ కమిటీని నియమించారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి అధికార ప్రతినిధి కాసిపేట రాయ్య, కంబాల వంశీ, రోషన్ తదితరులున్నారు.

# అన్నం పెట్టే రైతు నిజం మాట్లాడడమే రైతు చేసిన నేరమా

-- నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం బ్రతికి ఉందా

-- ఎమ్మెల్సీకి వత్తాసు పలుకుతున్న అధికారులు

-- మామూళ్ళ భయంతోనే ఇసుక రవాణాకు బ్రేక్

-- కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి



జమ్మికుంట, ప్రభాత వార్త:

దేశానికి వెన్నుముక అయినా రైతును రైతు వేదిక సాక్షిగా ఒక రైతు తన సమస్యను పరిష్కరించమని అడుగుతే నానా బూతులు తిట్టిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వెంటనే రైతుకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... హుజురాబాద్ నియోజక వర్గంలో ప్రజాస్వామ్యం బ్రతుకుందా అనే అనుమానాలు తలెత్తుతున్నాయని ఆయన అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని అలాంటి రైతుకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని ఎన్నికల వాగ్దానాలు చేసి గెలుపొందిన అధికార పార్టీ నాయకులు నేడు రైతులు రుణమాఫీ ఎక్కడ నష్టపరిహారం ఎక్కడ అని అడిగితే ఆ రైతును పట్టుకుని నీకు సిగ్గు, శరం లేదా అంటూ బూతులు తిట్టడం ఎక్కడి న్యాయమని ఆయన అన్నారు. కౌశిక్ రెడ్డి తన హోదాను మరిచి ఇటు అధికారులను అటు కార్యకర్తలను, నాయకులను చివరకు దేశానికి అన్నం పెట్టే రైతులను కూడా తమ ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటని ఆయన ఎమ్మెల్సీ పై మండిపడ్డారు. నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్ ను అడ్డాగా మార్చుకుని ఇసుక దందా చేస్తున్న ఘనత కౌశిక్ దేనని అన్నారు. ఒకప్పుడు మానేరు పరివాహక ప్రాంతం నుండి జమ్మికుంటకు ఒక ట్రాక్టర్ ఇసుక కావాలంటే 1600 నుండి రెండు వేల రూపాయల వరకు ఇసుక ట్రాక్టర్ యజమానులు తీసుకువచ్చేవారిని కానీ ఇప్పుడు కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి పోలీస్ స్టేషన్ నుండి తనకు ఇసుక ట్రాక్టర్ల నుండి మామూలు రావాలని హుకుం జారీ చేయడంతో మాములు ఇచ్చుకోలేక ట్రాక్టర్ యజమానులు ఇసుక రవాణాను ఆపివేసినట్లు పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారని ఆయన అన్నారు. గవర్నర్ తిరస్కరించిన సిఎం ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవిస్తే ఆ పదవిని అడ్డుపెట్టుకుని అక్రమాలు చేస్తున్న ఎమ్మెల్సీకి త్వరలోనే నియోజకవర్గ ప్రజలు సరైనా బుద్ది చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో డిపాజిట్ కూడా రాకుండా ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని ఇక్కడి నుండి ప్రజలు పంపిస్తారని అన్నారు. ఇప్పటికైనా రైతు బుర్ర కుమార్ గౌడ్ కు ఎమ్మెల్సీ క్షమాపణ చెప్పాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇసుక రవాణాను ఎలాంటి మామూళ్ళు లేకుండా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కరెంటు కోతలు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ

విద్యుత్ శాఖలో అనేక ఉద్యోగాలు భర్తీ

తెలంగాణ వచ్చాక విద్యుత్ శాఖ అన్ని రంగాల్లో ముందజ

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

భారతదేశంలో కరెంటు కోతలు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ పద్మనాయక కళ్యాణ మండపంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యుత్ ప్రగతి కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వం విద్యుత్ రంగంలో అమలు చేసిన సంస్కరణలు,అబివృద్ధిపై ప్రసంగించిన ఎమ్మెల్యే డా.సంజయ్కుమార్,జెడ్పి చైర్పర్సన్ దావ వసంతసురేష్.అనంతరం విద్యుత్ శాఖ సిబ్బంది ప్రజలతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు జగిత్యాల నియోజకవర్గంలో 29 వేల ఎకరాలలో వరి సాగు చేస్తే నేడు 59 వేల ఎకరాలలో పంట సాగు అవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కోతలు ఖతం అని వరికోతలు మొదలు అయ్యాయని ముఖ్యమంత్రి కృషి కారణమని అన్నారు.విద్యుత్ శాఖలో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశారని 22 వేల 700 ఆర్టిజన్స్ను రెగ్యులర్ చేశారని 10700 ఖాళీలు భర్తీ చేశారని అన్నారు.18 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తూ నిరంతరం కరెంటు అందజేస్తున్నామని అన్నారు. భారతదేశంలో కరెంటు కోతలు లేని రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,ఆర్డీవో మాధురి, మున్సిపల్ చైర్మన్లు గోలి శ్రీనివాస్,మోర హనుమండ్లు, ఎంపిపిలు ములాసపు లక్ష్మి,కోల జమున, శ్రీనివాస్, సంధ్యారాణి, సురేంధర్ నాయక్, జెడ్పిటిసి మహేష్,కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ల రాంచందర్రావు,సిజీఎం చౌహన్,డిఈ రాజిరెడ్డి, ఎడిఈలు హరీష్, చంద్రకాంత్, ఏడిలు లక్ష్మణ్, ఏఈలు, సబ్ ఇంజనీర్లు, నియోజకవర్గ విద్యుత్ శాఖ సిబ్బంది నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





# మన్నెంపల్లిలో బడి బాట.

తిమ్మాపూర్,ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మేడి అంజయ్య,ఉపాద్యాయులతో కలిసి సోమవారం బడి బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్బంగా ఉపాద్యాయులతో కలిసి ఇంటింటికి తిరిగి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలో చేర్పించాలని కోరారు.అనంతరం సర్పంచ్ మేడి అంజయ్య మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విధ్యార్ధులకు పాఠ్యపుస్తకాలు,రెండు జతల యూనిఫామ్స్,పౌష్టిక ఆహారం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఉపాద్యాయులు.యస్ యంసీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



# నిరంతరం వెలుగులు విరాజిల్లుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ..

విద్యుత్ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్..

తిమ్మాపూర్,ప్రభాత వార్త;;;

తెలంగాణదశాబ్ది ఉత్సవాల్లోభాగంగా మానకొండూర్ నియోజక వర్గం తిమ్మాపూర్ మండల పరిధిలోని అల్గూనూర్లోని శ్రీలక్ష్మీనరహింహ గార్డెన్లో ఏర్పాటు చేసిన విద్యుత్ విజయోత్సవ సభకు ఎమ్మెల్యే రస మయి బాలకిషన్, సుడా అద్యక్షులు జీవి రామకృష్ణ రావు గార్లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ ప్రగతి నిత్యం కోతల నుంచి నిరంతరం వెలుగులు విరాజిల్లుతున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ ముందుదని పేర్కోన్నారు. విద్యుత్ రంగంలో అద్భుత పురోగతి సాధించి,దేశానికి దారిచూపే టార్చ్ బేరర్గా నిలిచింది మన తెలంగాణ అన్నారు.కరెంట్ కోతలు ,పవర్ హాలీడేలు,కరెంట్ కోసం ధర్నాలు,సబ్స్టేషన్ల ముట్టడి, రాస్తారోకోలు 2014కు నిత్యకృత్యాలని వెల్లడించారు.నేడు భారత దేశంలో కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రం అని తెలిపారు,గడిచిన 9 ఏళ్ల పాలనలోతెలంగాణ రాష్ట్రంలో సుమారు 7069.23కోట్లు ఉచిత విద్యుత్ సబ్సిడిని వ్యవసాయ వినియోగదారులకు అందించినట్లు తెలిపారు.ఈ కార్యంక్రమంలో నియోజక వర్గంలోని ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# దేవాలయ స్థల దాతలకు ఘన సన్మానం

శంకరపట్నం, ప్రభాత వార్త:



కేశవపట్నం శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ స్థల దాతలను ఆలయ కమిటి సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. కేశవపట్నంలో ఆలయ కమిటి సభ్యులు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సంకల్పం చేసి, స్థల విస్తరణకు సహకారం కోరగా పలువురు దాతలు స్థలం విరాళంగా ఇచ్చుటకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా తనుకు శ్రీనివాస్, తనుకు లక్ష్మినారాయణ, తనుకు దశరథ రాములు, అల్లెంకి తిరుపతయ్య, పాలడుగుల జగదీశ్వరయ్య, తనుకు ప్రకాష్, తనుకు స్వప్న అందరూ కలిసి 111/2 (పదగొండున్నర) గుంటల స్థలాన్ని ఆలయానికి దారదత్తం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావు, గిర్దావర్ అరుణ, విఆర్ఏ ఇలియాస్ ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి దాతల స్టేట్మెంట్ రికార్డు చేశారు. అనంతరం తహశీల్దార్ ఆలయం పేరునా ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు దాతలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కాగా మరికొంత మంది దాతలు సైతం స్థలం ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి గౌరవ అధ్యక్షుడు గుర్రం రామస్వామి, అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోపు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు జునువాల రాజమల్లు, కత్తెరమల్ల కిష్టస్వామి, భూపతి నాగభూషణం, పాలడుగుల సోమేశ్వర్, కార్యవర్గ సభ్యులు బోంగోని శ్రీనివాస్, తనుకు శ్రీనివాస్, బొంగోని మధుకర్, రాయి చంద్రగుప్త తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

-సర్పంచ్ గున్నాల అరుణ

కోనరావుపేట,ప్రభాతవార్త



గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు అయినప్పుడే అన్ని విధాలుగా అభివృద్ధి సాధించవచ్చని సర్పంచ్ గున్నాల అరుణ అన్నారు.సోమవారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో జీపీ నిధులు రూ.7 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు స్థానికుల నుంచి సహకారం అందినప్పుడే సాధ్యమవుతుందన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ముందుకు వచ్చామని, అన్ని రకాలుగా గ్రామాన్ని ముందు వరసులో ఉండేలా శాయశక్తుల కృషి చేస్తున్నామన్నారు. పంచాయతీ భవన నిర్మాణం త్వరగతిన పూర్తి చేసి,ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చేలా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తీగల వెంకటి,బత్తుల రేఖ, పంచాయతీ కార్యదర్శి, ప్యాక్స్ డైరెక్టర్ ఇప్పరాములు, నాయకులు గున్నాల లక్ష్మన్,జవ్వాజి దేవయ్య, పంచాయతీ కార్యదర్శి అభిలాష్,స్థానికులు ఉన్నారు.

## అజాగ్రత్తగా నిప్పు అంటించి రైతుకు నష్టం కలిగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



అజాగ్రత్తగా నిప్పు అంటించి రైతకు నష్టం కలిగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతు అధికారులను కోరాడు. అసలే భగభగ మండే ఎండ దానికి తోడు ఓ రైతు పంట కోసిన తర్వాత చెత్తకు అజాగ్రత్త తో నిప్పు అంటించాడు. దాంతో అధికస్తా పక్కనే ఉన్న ఓ రైతు చేనులోకి గాలితో మంటలు వ్యాపించి టేకు చెట్లు, కరెంటు వైర్స్, పైప్స్, మోటార్ స్టార్టర్ తో సహా కాలి బూడిద అయి తీవ్ర నష్టం జరిగిన సంఘటన జమ్మికుంట మండలంలోని పాపక్కపల్లి గ్రామ పరిధిలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గాజనవేని మధునయ్య తనకున్నా మూడు ఎకరాల వ్యవసాయ భూమి సాగు చేస్తున్నాడు. బావి వద్దనున్నా కరెంటు వైర్స్, 20 పైపులు, స్టార్టర్, 170 టేకు చెట్లకు గాను అందులో సగం వరకు కాలిపోయాయని సదరు రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. అజాగ్రత్తగా, నిర్లక్ష్యం గా నిప్పు పెట్టి నష్టం కలిగించిన సదరు రైతుపై అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు మధునయ్య అధికారులను కోరాడు.



## బడిబాటలో ఉపాధ్యాయుడిని నిలదీసిన తల్లిదండ్రులు

పాలకవీడు, జూన్ 5 ప్రభాతవార్త

విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని బడిబాటకు వెళ్లిన ఆ ఉపాధ్యాయుడిని గ్రామస్తులు బుద్ధిచెప్పారు. మండలంలోని చెరువుతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని ఓ ఉపాధ్యాయుడు చిన్నారులపై చేసిన అసభ్య ప్రవర్తన కలకలం రేపుతుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చెర్వుతండా ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు టీచర్లు పనిచేస్తున్నారు. ఉపాధ్యాయులిద్దరూ సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇ ంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. ఆ సమయంలో కొందరు విద్యార్థులు ఆ ఉపాధ్యాయుడు ఉంటే మేము ఆ పాఠశాలకు వెళ్లమని వారి తల్లిదండ్రులకు నిక్కచ్చిగా చెప్పారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ఆరా తీయగా పాఠశాలలో బాలికలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని తెలియజేయడంతో ఆ ఉపాధ్యాయుడిని నిలదీశారు. కొందరు గ్రామస్తులు ఆగ్రహంతో ఆ ఉపాధ్యాయుడిపై దాడి చేశారు. మరి కొంత మంది స్థానికులు దాడిని ఆపి పోలీసులకు సమాచారం అందించడంతో ఇంచార్జి ఎస్ఐ నవీన్‌కుమార్ ఎంఈవో చత్రునాయక్‌తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. ఇంచార్జి ఎస్ఐ నవీన్‌కుమార్‌ను వివరణ కోరగా చెరువు తండా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను విచారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు. ఎంఈవో చత్రునాయక్‌ను వివరణ కోరగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేసిన ఆరోపణలు రుజువైతే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

నిడమనూరు, జూన్ 5 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మున్సిఫ్ కోర్టు సివిల్ జడ్జి స్వప్న పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటి మాట్లాడారు. అదే విధంగా తహసీల్దార్ కార్యాలయంలో కూడా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్యక్షులు రుద్రాక్షి వినయ్, ఉపాధ్యక్షులు శివసాయిరాం, గౌరవ అధ్యక్షుడు రుద్రాక్షి నర్సింహ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జన్నపాల రమేష్, పోతనబోయిన వెంకటయ్య, వెంపటి లక్ష్మయ్య, లక్ష్మణ్‌కుమార్, వాసు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల భారీ ర్యాలీ

నిడమనూరు, జూన్ 5 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో విద్యుత్ ఉద్యోగులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ వెంకటేశం మాట్లాడుతూ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. దోబీ, నాయిబ్రాహ్మణులకు కూడా తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ జానయ్య, లైన్ ఇన్స్పెక్టర్ అమర్‌కుమార్‌రెడ్డి, అశోక్, శీనయ్య, రహీం, లైన్‌మెన్ సోమశేఖర్, నాగేశ్వరరావు, కోటిరెడ్డి, వస్రాం, రాము తదితరులు పాల్గొన్నారు.

ఫోటో: ఎస్ఆర్‌పిటి 07

## మూసీ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడం సంతోషదాయకం

సూర్యాపేట టౌన్, జూన్ 5 ప్రభాతవార్త



గత నెల రోజులుగా హైద్రాబాద్‌లో కురిసిన వర్షాల మూలంగా మూసీ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడం రైతాంగానికి ఎంతో ఉపయోగపడుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్ నెలలో పూర్తి స్థాయిలో నిండి రెండవ పంటకు నీరు అందే పరిస్థితి గతంలో ఉండేదని, ఈ సంవత్సరం జూన్ మొదటి వారంలోనే పూర్తి స్థాయిలో నిండడం వల్ల మూసీ ఆయకట్టు ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో పూర్తి స్థాయిలో నిండినప్పటికీ లీకేజీల కారణంగా నీరు వృధా అయి రైతాంగానికి సరిపడా సాగు నీరు అందకపోయేదని, లీకేజీలను అరికట్టడం వల్ల ప్రాజెక్టులోకి వచ్చిన నీరు వృధా కాకుండా రైతాంగానికి ఎంతో ఉపయోగకరంగా ఉండడం వల్ల రైతాంగానికి రెండు పంటలకు సాగు నీరు సమృద్ధిగా అందే అవకాశం ఏర్పడిందన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌డేకు 8 ఫిర్యాదులు

సూర్యాపేట రూరల్, జూన్ 5 ప్రభాతవార్త



ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేకు 8 ఫిర్యాదులు రాగా ప్రతి ఫిర్యాదుదారునితో ఆయన మాట్లాడి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుదారులపై సమస్యలపై వేగంగా స్పందించాలని, వారికి భరోసా కల్పించాలని సిబ్బందికి తెలిపారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, ఒకరిపై ఒకరు భౌతిక దాడులు చేసుకోవద్దని, చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడవద్దన్నారు.

## రాయితీపై పంపిణీకి జీలుగు విత్తనాలు సిద్ధం

కోదాడ టౌన్, జూన్ 5 ప్రభాతవార్త

కోదాడ పీఏసీఎస్ పరిధిలోని గ్రామాల రైతులకు రాయితీపై పంపిణీకి జీలులు విత్తనాలు సిద్దంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి పాలెం రజిని, పిఏసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకాల జీరాక్స్‌లు తీసుకుని కోదాడ పిఏసిఎస్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. పంపిణీకి సిద్దంగా ఉన్న జీలుగులు 30 కెజిల జీలుగు విత్తనాల బస్తా రూ. 2047.50 కాగా ప్రభుత్వం సబ్సిడీ రూ. 1568.80 పోను రైతు రూ. 842.70 చెల్లించాలన్నారు. వ్యవసాయశాఖ ద్వారా అందించే ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టీ కార్యాలయాలుగా మారుస్తున్న అధికార పార్టీ చోద్యం చూస్తున్న అధికారులు

గుర్రంపోడ్, జూన్ 5, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు అయినటువంటి ఎమ్మార్వో, పోలీస్ స్టేషన్, మోడల్ స్కూల్, మరియు ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టీ ఫ్లెక్సీలు వారి పార్టీ గుర్తులు కలిగినటువంటి ఫ్లెక్సీలను గోడలపై ఏర్పాటు చేసినారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో, ఎస్సైకి ఏర్పాటు చేసిన అధికార పార్టీ నాయకులపై చర్య తీసుకొని ఫ్లెక్సీలను తొలగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిందిగా అధికారులను విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జూనూతల ఎంపిటిసి కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, గుర్రంపోడ్ మండల పార్టీ అధ్యక్షులు తగుల్ల సర్వయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి వడ్డగోని యాదగిరి గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వనమల యాదవరెడ్డి, మండల సీనియర్ నాయకులు లెంకల అశోక్‌రెడ్డి, మామిడి పెద్దలు సీతా భగవంతు, గోగుల లింగయ్య, గాదపాక బిక్షం, మండలి లింగయ్య, తగుళ్ళ యాదయ్య, పోలే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గంగదేవమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి:

### ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, జూన్ 5, ప్రభాతవార్త:



గంగదేవమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం నాడు కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో గంగదేవమ్మ పండుగ (జాతర) సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషంగా, ఆయురారోగ్యాలతో కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. గ్రామంలో గ్రామ దేవతల పండుగలతో ఐక్యత పెరుగుతుందన్నారు. నకిరేకల్ ఏఎంసి చైర్మన్ కె. ప్రదీప్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ గంగదేవమ్మ తల్లి జాతరలో పాల్గొన్న దూదిమెట్ల బాలరాజు యాదవ్

కేతేపల్లి, జూన్ 5, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ గంగదేవమ్మ తల్లి జాతరకు విచ్చేసి అమ్మవారి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కేతేపల్లి మండల బిఆర్ఎస్‌వి ఉపాధ్యక్షులు మట్టిపల్లి నాగరాజు, ఏర్పుల సౌదయ్య, నంద్యాల సైదిరెడ్డి, లింగస్వామి, శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా పర్లపల్లి



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ప్లాస్టిక్ వేస్టు,లిక్విడ్ అండ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విభాగాల్లో ,పరశుభ్రత ,పచ్ఛదనం విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పర్లపల్లి గ్రామం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయితీ ఆవార్డుకు ఎంపికైనది.సనత్ నగర్ పొల్యుషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయంలో రాష్ట్ర మంత్రులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ,తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా పర్లపల్లి గ్రామ సర్పంచ్ మాదాడి భారతీదేవినర్సింహారెడ్డి ఆవార్డు అందుకున్నారు.పర్లపెల్లి ఉత్తమ ఆవార్డు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ సాధించిన విజయాల్లో ప్రధానపాత్ర విద్యుత్ శాఖదే

**- నిత్య కోతల నుండి నిరంతర వెలుగులకు అద్భుత విజయం సాధించిన విద్యుత్ శాఖ**
**- 24 గంటల నాణ్యమైన కరెంటు సరఫరాతో ఆత్మగౌరవంతో పనులు చేసే స్థితికి చేరుకున్నాం**
**- కరీంనగర్ జిల్లాలో 2014 నుండి తలసరి విద్యూత్ వినియోగం 1550.36 యూనిట్లు ఉంటే నేడు 2729కు చేరుకుంది**
**- క్వాలిటి ఆఫ్ కరెంట్‌ను ఇవ్వడంతో తెలంగాణ దేశంలో అగ్రభాగాన నిలిచింది**
**- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**





**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణలో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి విజయాలను సాధించగలిగిందంటే అందులో ప్రధానపాత్ర పోషించింది విద్యుత్ శాఖ అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా 3వ రోజు నిర్వహించిన తెలంగాణ విద్యుత్ విజయోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని శుభం గార్డెన్సలో నిర్వేహించిన కార్యేక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఆవతరించి 9 వసంతాలను పూర్తి చేసుకుని 10 వసంతంలోకి అడుగెడుతున్న శుభ సందర్భంగా ప్రజలకు, ఉద్యోగులకు దశాబ్ది ఉత్సవాల శుభాభివందనాలను తెలియజేశారు. చిన్నతనంలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడో పోతుందో తెలియక, రోజులో కొద్దిసమయం మాత్రమే ఉండే కరెంటును చూశామన్నారు. ప్రపంచంలోని అమెరికా లాంటి దేశాలు కరెంటు కోతలు లేకుండా ఉంటాయంటే విని అభూత కల్పనలుగా కొట్టిపారేశాం, భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిననాటి నుండి సరైన ఆధారణ లేక అన్ని రంగాల్లోను తెలంగాణ వెనకబడిపోయిందని, గ్రామీణ ప్రాంతాలలో కరెంటు సరిగా రాకపోవడంతో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు ముంబాయి, భీవండి, దుబాయ్ వంటి ప్రాంతాలకు వలసలుప వెళ్లిపోయె పరిస్థితులు ఉండెవన్నారు. పవర్ సప్లై కోసం ధర్నాలు చేస్తూ విద్యుత్ ఉద్యోగులను ధూషించే పరిస్థితులు ఉన్నాయన్నారు. పక్కనే గళగళపారే గోదావరి నీళ్లు, సింగరేణి బొగ్గు నిక్షేపాలు సమృద్ధిగా ఉన్న, వాటిని ఇక్కడి వినియోగించకుండా తెలంగాణను గుడ్డి దీపం చేశారన్నారు. కరెంటు ఎక్కువగా వాడే పరిశ్రమల పవర్ హాలిడేలను ప్రకటించుకునేవవని, వాటిని చూసి కొత్త పరిశ్రమలు కూడా ఇక్కడకు రాకుండా తరలిపోయాయని గుర్తు చేశారు. వ్యవసాయానికి కనీసం 3 గంటల కరెంటైనా ఇవ్వకోవడంతో సాగుచేయలేక బీడు భూములుగా పంట పొలాలు మారేవని, నీళ్లుంటే కరెంటు ఉండని, కరెంటుంటే నీళ్లుండని పరిస్థితులు, లోఓల్టేజి సమస్యతో ఎండిపోయిన నారు, పేలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లు, కాలిపోయిన మోటార్లతో రైతులు అరిగోస పడి పండించిన పంటను మొత్తం పశువులకు గ్రాసంగా ఇచ్చే దుర్భర పరిస్థితులను చూశామన్నారు. తెలంగాణలో సరైన నీరు, కరెంటును సక్రమంగా వినియోగించబడాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గళగళా పారె గోదావరి నీరు తరలిపోకుండా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో మండుటెండల్లో మత్తడులను దూకే చెరువులను సాదించుకున్నామని, పవర్ ప్లాంట్ల నిర్మాణాలను చేపట్టడంతో రాష్ట్ర అవతరణకు పూర్వం 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే పండించుకోగలిగితే, తరువాత భూమికే బరువయ్యేంత పంటను పండించుకోగలిగామంటే కారణం విద్యుత్ శాఖ అని అన్నారు. 2014 కంటె ముందు కరీంనగర్ జిల్లాలో తలసరి విద్యుత్ వినియోగం 1550 యూనిట్లు మాత్రమే ఉంటే, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం నేడు 2729 యూనిట్ల తలసరి విద్యుత్‌ను వినియోగిస్తున్నామనానరు. ఇప్పటివరకు ఒక్కోరైతుపై నెలకు 15 నుండి 20వేల వరకు ప్రభుత్వమే ఖర్చుచేస్తుందని, రూ.8లకు కరెంటును కొనుగోలు చేసి ఉచితంగా అందిస్తున్న ఎకైనక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. దాదాపు 50 వేల కోట్లు రైతులపై ఖర్చు చేయడం జరుగుతుందని, రైతుబంధు, రైతుభీమా, ఉచిత కరెంటు వంటి పథకాలను తెలంగాణలో అమలు చేసుకోవడంతో రైతు ఆత్మహత్యలు తగ్గిపోయాయన్నారు. క్వాలిటి ఆఫ్ కరెంట్‌ను ఇవ్వడంతో తెలంగాణ దేశంలో అగ్రగామిగా నిలిచిందని, తెలంగాణలో ఎక్కడా రోడ్డుకు మధ్యలో అడ్డంగా ఉన్న కరెఎంటు స్తంభాలు, లూస్ వైర్లులో ఓల్టెజి సమస్య కనబడడం లేదని తెలిపారు. రెక్కాడితే గాని డొక్కాడని నాయిబ్రాహ్మనులు, రజకులకు ఇబ్బందులు పడకూడదని, 250 యూనిట్లవరకు ఉచిత కరెంటు, 10వేలతో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు ప్రభుత్వమే సహకరిస్తుందని తెలిపారు. ప్రతిశాఖ ద్వారా సబ్సిడిలను అందించి కులవృత్తులను కాపాడుతున్న ఎకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. ఒక్క కరీంనగర్ జిల్లాఓ7నే నాడు 132/33 కె.వి.సబ్ స్టేషన్లు(7), 220 కె.వి.సబ్ స్టేషన్లు(1), 400 కె.వి.సబ్ స్టేషన్లు ఒక్కటి కూడా లేని పరిస్థితులు ఉంటే రాష్ట్ర ఆవిర్భావం తరువాత(16) 132/33 సబ్ స్టేషన్లు, (4) 220 కె.వి.సబ్ స్టేషన్లు, (2) 400 కె.వి.సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడు తెలంగాణ న్ని రంగాల్లో నిర్విరామంగా ముందుకు సాగుతోందంటే అందులో ప్రధాన పాత్ర విద్యుత్ శాఖకే దక్కుతుందని, అందుకు నిదర్శనమే కరీంనగర్ లైటింగ్, లైజర్ లైట్ షో ఇతర నిర్మాణ పనులకు సరిపడా విద్యుత్ అందించేలా ఎర్పాటు చేశారని కొనియాడారు. సర్వమతాలు కలిసి దశాబ్ది వేడుకలను అద్భుతంగా నిర్వహించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ.. తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందంటే నిదర్శనం విద్యుత్ శాఖవల్లనేనని, రాష్ట్రంలో ఏ సంఘటన జరిగిన 24/7 అప్రమత్తమైన సేవలందించే శాఖల్లో విద్యుత్ శాఖ ముందువరుసలో నిలుస్తుందన్నారు. వ్యవసాయ పనులకు సబ్సిడిలను ఇస్తూ, సరిపడా విద్యుత్ అందిస్తూ తెలంగాణ విద్యుత్ వాఖ ధేవంలో తెలంగాణను అగ్రబాగాన నిలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వై.సునీల్‌రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, ఎంపీపీ టి.లక్ష్మయ్య, ఆర్డిఓ ఆనంద్‌కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ఎంపీటీసీలు, కార్పోరేటర్లు, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు సుదర్శన నరసింహా యాగ ప్రసాదం అందజేత



**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ భారతదేశ ప్రధాని అయి దేశ ప్రజలకు సేవలు అందించాలని ఈనెల 2న కాటారంలో నిర్వహించిన సుదర్శన నరసింహా యాగం ప్రసాదాన్ని సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి కెసిఆర్ కూతురు ఎమ్మెల్సీ కవితకు అందించారు. మంథని నియోజకవర్గంలోని కాటారంలో ఆంజనేయస్వామి దేవాలయంలో తెలంగాణ అవిర్బావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన సుదర్శన నరసింహా యాగం ప్రసాదాన్ని ఎమ్మెల్సీ కవిత నివాసానికి వెళ్లి అందించారు. తన తండ్రి ఆయురారోగ్యాలతో ఉండి దేశానికి సేవ చేయాలనే సంకల్పంతో వేదపండితులతో సుదర్శన నరసింహాయాగం నిర్వహించినందుకు చల్లా నారాయణరెడ్డిని కవిత అభినందించారు.

# ఓదెల మల్లన్న ను దర్శించుకున్న మధ్యప్రదేశ్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి



**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆదివారం పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ వాస్తవ్యులు మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ ధర్మకర్తలు అలాగే ప్రధాన అర్చకులు డి. వీరభద్రయ్య ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి కి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి కి జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ కు జడ్పిటిసి గంట రాములు, ఆడెపు సుధాకర్ ను శాలువాలతో సన్మానించి వారికి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, బత్తుల రమేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమార్, స్వామి, ఆలయ సిబ్బంది తదితర నాయకులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సిరిసిల్ల జిల్లా: రుద్రంగి, బోయినపల్లి
జగిత్యాల: మేడిపల్లి, సారంగపూర్, బుగ్గారం
కరీంనగర్: కరీంనగర్ టౌన్, రూరల్, క్రైం, హుజూరాబాద్ టౌన్, రూరల్
పెద్దపల్లి జిల్లా: పెద్దపల్లి టౌన్, రూరల్, క్రైం కమాన్‌పూర్, అంతర్గాం, రామగుండం
సంప్రదించాల్సిన చిరునామా
జె. వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364